RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 34 | ఆదిలాబాద్ | గురువారం,జూన్ 05, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత



## ●నేటి క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం

## ●ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు.

ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గారు ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు ?

- ♦ రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్ గారికి నోటీసులు జారీ చేశారు
- ♦ కాళేశ్వరం పంప్ హౌజ్ ల పనులు చేసిన మెఘా కృష్ణా రెడ్డిని కమిషన్ ఎందుకు పిలవడం లేదు ?
- ♦ బీజేపీ కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి
- ♦ కాళేశ్వరానికి చిన్న పగుళ్లు ఏర్పడితేనే రంగంలోకి దిగిన ఎన్డీఎస్ఏ...
- ♦ ఎస్ఎల్బీసీ టన్నల్ కూలిపోతే ఎందుకు స్పందించడం లేదు ?
- ♦ కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులను నిరసిస్తూ మహా దీక్షలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు



హైదరాబాద్: రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కేసీఆర్ గారు ఏం తప్పు చేశారని నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ గారికి నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని స్పష్టం చేశారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ కాదు... అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని విమర్శించారు. కమిషన్ పై మాకు నమ్మకం ఉన్నది... కానీ కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి విశ్వాసము లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇందిరా పార్కు వద్ద మహా ధర్న జరిగింది. ప్రజలు, జాగృతి కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్న మహా ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రసంగించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... "కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదు. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌజ్ లు, 15 రిజర్వాయర్లు, 200 కీమీ మేర టన్నెల్ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చు. కాళేశ్వరంలో వాడిన స్టీల్ తో 100 ఐఫిల్ టవర్లు కట్టవచ్చు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్ తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చు. అంత పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం... ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుంది. 40 టీఎంసీలతో హైదరాబాద్ కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరం. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరం. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి ఎత్తిపోసే ప్రాజెక్టు. కేసీఆర్ గారిది గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం" అని వ్యాఖ్యానించారు. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ గారిని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేశారని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణా రెడ్డి కంపెనీకి ఇచ్చారని గుర్తు చేశారు.

మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మత్తులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌజ్ పనులు చేసిన మెఘా కృష్ణా రెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని ధ్వజమెత్తారు. 90 శాతం పంప్ హౌజ్ ల పనులు చేసిన కాంట్రాక్టర్ ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పోరాటాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని అడిగారు. గోదావరి – పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జలదోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదని, 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదని మండిపడ్డారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యత కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలని తెలిపారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని పునరుద్ఘాటించారు. కాగా, "ఎస్ఆర్ఎస్పీ నిర్మించడానికి కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాల కాలం పట్టింది. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ కు ఎన్టీఆర్ మరమ్మత్తులు చేయించారు. కాంగ్రెస్ కట్టిన మిడ్ మానేరు ప్రాజెక్టును కొట్టుకుపోతే కెసిఆర్ బాగు చేయించారు. కాంగ్రెస్ నిర్మించిన పులిచింతల గేట్లు కొట్టుకుపోయినయ్. కాంగ్రెస్ చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు పైపులు పగిలిపోయాయి. ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెడితే ప్రపంచం ముందు పరువు పోయేలా టనెల్ కూలిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి తన ముఖం ని అద్దంలో చూసుకోవాలి. ఎస్ ఎల్ బి సి టనల్ కూలిపోతే ఎన్డీఎస్ఏ ఏం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు ? కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కయ్యాయని స్పష్టమైంది" అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం లేకపోతే 35 శాతం తెలంగాణ భూభాగం ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాబట్టి తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమత్తులు చేపట్టి పొలాలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇప్పటికే 99% పనులు పూర్తయ్యాయని, మిగతా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, కాబట్టి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని బిజెపిని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు చిత్తశుద్ది ఉంటే కాలేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందే దాదాపు 80000 కోట్ల వ్యయంతో అని, మరి లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగినట్లు ? అని అడిగారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి, విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి నాయకులు అప్పాల నరేందర్ యాదవ్, జాగృతి ఇటలీ అధ్యక్షుడు తానికొండ కిషోర్ యాదవ్, పటోళ్ల విజేందర్, ఈగ సంతోష్, అర్చన సేనాపతి, మాడ హరీశ్ రెడ్డి, లలిత యాదవ్, పరకాల మనోజ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, యూపీఎఫ్ కో కన్వీనర్లు ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, ఎల్లల దత్తాత్రేయ, గొరిగె నరసింహా, టి నరేష్ కుమార్, డి కుమార స్వామి, కే ప్రవీణ్, రాచమల్ల బాలకృష్ణ, మురళి కృష్ణ, సల్వా చారిలు పాల్గొన్నారు.

# కేటాయింపుల మేరకు రాష్ట్రానికి రాని యూరియా

- – ఏప్రిల్ లో 0.48 లక్షల మెట్రిక్ టన్నులు, మేలో 0.66 లక్షల మెట్రిక్ టన్నుల తక్కువగా సరఫరా అయిన యూరియా
- – సింహభాగం ఇంపోర్టెడ్ యూరియా కేటాయింపులతో సమస్య
- – కేటాయింపుల మేరకు సరఫరా కోసం ఇప్పటికే రెండుమార్లు కేంద్రాన్ని అభ్యర్థించిన మంత్రి తుమ్మల
- – మంత్రి తుమ్మల ఆదేశాలతో రెండు, మూడు రోజులలో ఢిల్లీకి వెళ్లనున్న వ్యవసాయశాఖ డైరెక్టర్.

హైదరాబాద్ :ఈ వానాకాలం పంటల సాగుకు రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం కేటాయించి, నెలవారీ సరఫరా ప్రణాళికను రాష్ట్రానికి పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీజన్ ఆరంభానికి ముందే 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వ ఉంచుకొని, పంటకాలంలో డిమాండ్ ని తగ్గట్టుగా (ఒకవేళ rakes వచ్చినా రాకపోయినా) సరఫరాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగింది. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పంటకాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా నిరవధికంగా సాగించేందుకు TG MARKFED ను నోడల్ ఏజెన్సీగా నియమించి, ప్రభుత్వ గ్యారంటీతో రుణాలు ఇప్పించి యూరియా, ఎరువుల సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో ఏప్రిల్ మాసంలో 0.48 లక్షల మెట్రిక్ టన్నులు, మే మాసంలో 0.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్కువగా సరఫరా చేయడం జరిగింది. ఈ రెండు నెలలలో రాష్ట్రానికి మొత్తం 1.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోత ఏర్పడింది.

నెలవారి కేటాయింపుల వివరాలు :

| నెల | కేటాయింపులు ( MT లలో) | సరఫరా ( MT లలో) | కోత ( MT లలో) |
|---|---|---|---|
| ఏప్రిల్ | 1.70 | 1.22 | (-)0.48 |
| మే | 1.60 | 0.94 | (-)0.66 |
| జూన్ | 1.70 | 0.03 (ఇప్పటివరకు) | |

మే వరకు కేటాయించిన 3.30 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 2.16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయింది. మిగతా 1.14 లక్షల మెట్రిక్ టన్నులకు కూడా జూన్ కేటాయింపులతో కలిపి సరఫరా చేయాల్సిందిగా ఇదివరకే మంత్రివర్యులు కేంద్రాన్ని అభ్యర్థించడం జరిగింది. ఇదే విషయాన్ని గుర్తుచేస్తు గత నెల 19వ తారీఖున వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు ఢిల్లీకి పంపడం జరిగింది. అదే విషయాన్ని జూన్ లో కంపెనీల వారీ కేటాయింపులు జరిపేటప్పుడు తిరిగి మళ్లీ మే26 నాడు కోరడమైనది. ఆ సందర్భంగా గత రెండు నెలల కేటాయింపులలో ఎక్కువభాగం ఇంపోర్టెడ్ యూరియా కేటాయింపుల మీద ఆధారపడటం వలన, ఆ %జవంంత్రీం% రాకపోవడం వలన సమస్య తలెత్తిందని గమనించి, జూన్ మాసంలో సింహభాగం దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియా నుండి సరఫరా చేయవల్సిందిగా మంత్రిగారు అభ్యర్థించారు. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం జూన్ నెలకు రాష్ట్రానికి కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులలో 37 శాతం దేశీయ కంపెనీల నుండి 67 శాతం ఇంపోర్టెడ్ యూరియా నుండి కేటాయించడం జరిగింది. అంతేకాకుండా గత రెండు నెలల కేటాయింపులలో తక్కువగా సరఫరా చేసిన 1.14 లక్షల మెట్రిక్ టన్నుల విషయంలో కేంద్రం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో మరొక్కసారి మంత్రివర్యులు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గారిని రెండు మూడు రోజులలో ఢిల్లీకి వెళ్లి సంబంధిత అధికారులను కలిసి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడం, ఖరీఫ్ సీజన్ ముందుగానే ఆరంభమయ్యే ప్రస్తుత పరిస్థితులలో జూన్ వరకు కేంద్రం కేటాయించిన యూరియా మొత్తాన్ని నిర్ణీత సమయంలో రాష్ట్రానికి సరఫరా చేసే విధంగా చూడాలని మంత్రిగారు కేంద్రాన్ని మూడవ సారి లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది.



# ఆస్పత్రులకు నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేయండి

## జనరేటర్‌ల పనితీరును మెరుగు పరచండి

## –ఉన్నత స్థాయి సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు

హైదరాబాద్ : ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరం విద్యుత్తు సరఫరా పై హైదరాబాదులోని సచివాలయంలో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి జనరేటర్ ల పనితీరు వాటి సామర్థ్యం పై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా జనరేటర్ సౌకర్యం లేని ఆసుపత్రులలో ఆటోమేటెడ్ జనరేటర్ లను సమకూర్చుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రులలో విద్యుత్ నిర్వహణ కోసం తాత్కాలిక పద్ధతిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ లను నియమించుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అవసరమైన అత్యవసర పరికరాలను, సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఆస్పత్రులలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లలో నిరంతరం విద్యుత్తు సరఫరా జరిగేలా జిల్లా వైద్య శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. అనంతరం, సమీక్షలో భాగంగా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధుల నిర్మూలన కు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, డెంగ్యూ తో పాటు కోవిడ్ టెస్ట్ కిట్స్ లను, అవసరమైన మందులను కొనుగోలు చేయాలని … అధికారులను మంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకొని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మందుల కొరత లేకుండా అవసరమైన మందులను కొనుగోలు చేయాలన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

# సంపాదకీయం

## ఉక్రెయిన్ దాడి పర్యవసానాలేమిటి?

నాటో కూటమి దేశాలు సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభం అక్షరాలా పదకొండు వందల తొంభై ఆరవ రోజులో ప్రవేశించింది. ఎప్పుడు, ఎలా ముగుస్తుందో తెలియదు. ఆదివారం నాడు రష్యా గడ్డమీద ఆపరేషన్ స్పైడర్ వెబ్ (సాలెగూడు) పేరుతో ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో భారీ మొత్తంలో నష్టం చేకూర్చినట్లు జెలెన్స్కీ ప్రకటించాడు. దాన్ని ఉగ్రవాద చర్యగా వర్ణించిన రష్యా ప్రతిగా వెంటనే పెద్ద ఎత్తున దాడి చేసింది. ఉక్రెయిన్ చర్య మీద మంగళవారం నాడు ఇది రాసిన సమయానికి అటు డోనాల్డ్ ట్రంప్ వైపు నుంచి ఇటు వ్లదిమిర్ పుతిన్ నుంచి ఎలాంటి స్పందన వెలువడలేదు. దాడి గురించి ఉక్రెయిన్ తమకు ఎలాంటి ముందస్తు సమాచారమూ ఇవ్వలేదనే ఒక్కమాట మాత్రమే అమెరికా అధ్యక్ష భవనం నుంచి వెలువడింది. సోమవారం నాడు టర్కీ నగరమైన ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య యుద్ధ ఖైదీలు, మరణించిన వారి మృతదేహాల మార్పిడికి సంబంధించిన అవగాహన కుదిరింది. మూడు రోజుల పాటు కాల్పుల విరమణ చేస్తామని రష్యా ప్రతిపాదిస్తే బేషరతుగా అంగీకరించాలని ఉక్రెయిన్ చేసిన ప్రతిపాదనను పుతిన్ దూతలు తిరస్కరించారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. రెండు శిబిరాలూ తాజా పరిస్థితికి అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకొనే కసరత్తులో ఉన్నాయని వేరే చెప్పనవసరం లేదు. బందీల విడుదల గురించి గతంలోనే ఒక అవగాహన కుదిరి అమలు చేశారు, మరోసారి మిగిలిన వారి గురించి చర్చలలో పాల్గొనటానికి ఇరువురికీ అభ్యంతరం ఉండనవసరం లేదు. దానికి ఉక్రెయిన్ జరిపినదాడికీ సంబంధం లేదు. గడచిన మూడున్నరేం డ్లుగా రెండు దేశాల మధ్య ఇలాంటి దాడులు, ప్రతిదాడులూ జరుగుతూనే ఉన్నాయి. అయితే ఆదివారం నాడు ఉక్రెయిన్ జరిపిన దాడికి ఉన్న ప్రాధాన్యతను తక్కువ అంచనా వేయనవసరం లేదు. యుద్ధమన్న తర్వాత రెండు వైపులా నష్టం ఉంటుంది. మూడున్నరేండ్ల రష్యా మిలిటరీ చర్యలో ఉక్రెయిన్ ఇప్పటి వరకు కోల్పోయిన ప్రాంతం, ఇతర వాటితో పోల్చితే ఆదివారం నాటి రష్యా నష్టం పెద్దదేమీ కాదు. ఇక ఇస్తాంబుల్ చర్చల విషయానికి వస్తే జూన్ రెండవ తేదీన ఖైదీల మార్పిడి గురించి తప్ప శాంతి ప్రతిపాదనల మీద ఎలాంటి పురోగతీ లేదు. ఉక్రెయిన్ దాడిని అవకాశంగా తీసుకొని పశ్చిమ దేశాల పండితులు రష్యన్ సామర్థ్యం గురించి కథనాలు వండి వారుస్తున్నారు, ప్రచారదాడికి పూనుకున్నారు.

వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియాతో సహా రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ డ్రోన్లను ఎలా పంపింది. ఏక కాలంలో ఐదు వైమానిక స్థావరాల మీద ఎలా దాడి చేసింది అన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది. ఈ పథకాన్ని రచించేందుకు తమకు పద్దెనిమిది నెలలు పట్టిందని జెలెన్స్కీ చెప్పుకున్నప్పటికీ పశ్చిమ దేశాలన్నింటి ఉమ్మడి హస్తం దీనివెనుక లేకుండా ఉక్రెయిన్‌కు అంతసీన్ లేదు. అంతర్గతంగా రష్యాలో కొందరు చేతులు కలిపిన కారణంగానే డ్రోన్ల రవాణా జరిగిందన్నది ప్రాథమిక సమాచారం. రష్యా పత్రిక మాస్కో టైమ్స్ కథనం సారాంశం ఇలా ఉంది. ఉక్రెయిన్ నగరాల మీద బాంబులు వేసేందుకు ఉపయోగించే 41టియు 95, టియు 22 బాంబర్లు, ఏ 50 అనే రాడార్ విమా నాన్ని ధ్వంస చేసినట్లు ఉక్రెయిన్ చెప్పినదాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంది. వీటిలో పదికంటే తక్కువే మిలిటరీ సర్వీసులో ఉన్నాయి. మరో రెండింటిని 2024లో ఉపరితలం నుంచి ప్రయోగించే క్షిపణులతో ఉక్రెయిన్ కూల్చివేసింది. మూడున్నర సంవత్సరాలలో ఇది రష్యాకు మూడవ పెద్ద దెబ్బ. ఈ రకం విమానాలను ఇప్పుడు రష్యా ఉత్పత్తి చేయటం లేదు. టియు 160 రకం బాంబర్లు గాక ఇవి ఒకే సారి 16క్షిపణులను రెండు వేల కిలోమీటర్ల దూరం మోసుకుపోగలవు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో అనేక విమానాలకు నిప్పంటుకున్నట్లు, ఆర్పివేసినట్లు, ఎలాంటి మరణాలు లేవని, అనుమానితులను అరెస్టు చేసినట్లు రష్యన్ రక్షణ మంత్రిత్వశాఖ నిర్ధారించింది. రష్యా వ్యూహాత్మక బాంబర్లలో 34శాతాన్ని ధ్వంసం చేశామని వాటి నష్టం 7 బిలియన్ డాలర్లని ఉక్రెయిన్ భద్రతా సంస్థలు చెప్పాయి. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా విశ్లేషించిన వారు మొత్తం 13 విమానాలు నాశనం లేదా దెబ్బతినట్లు చెప్పారు. ఎనిమిదని వాషింగ్టన్ డిసికి చెందిన నిపుణుడు క్రిస్ బిగ్గర్స్ ఎక్స్‌లో పోస్టు చేశాడు. మరోచోట ఐదు అని ఉక్రెయిన్ ఓకో హౌరా గ్రూపు విశ్లేషకులు పేర్కొన్నారు. చెక్క పెట్టెల్లో117 డ్రోన్లను ఉంచి రష్యా ట్రక్కులలోనే రహస్యంగా తరలించామని, రిమోట్ కంట్రోలుతో చెక్క పెట్టెల మూతలను తొలగించి డ్రోన్లతో దాడి చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొన్నది. వైమానిక కేంద్రాల సమీపం నుంచి వాటిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వశాఖ చెప్పింది. ఒక వైమానిక కేంద్రం ఉక్రెయిన్ నుంచి సైబీరియాలో 4,300 కిలోమీటర్లు, మరొకటి 1,900కి.మీ దూరంలో ఉంది. మూడు కేంద్రాల మీద జరిగిన దాడిని తిప్పికొట్టిన్లు పేర్కొన్నది. పర్యవసానాలు, రష్యన్ మిలిటరీ సామర్ధ్యాన్ని అంచనా వేయటం ఈ దశలో కష్టం. ఇదీ మాస్కో టైమ్స్ మరుసటి రోజు విశ్లేషణ. ఉక్రెయిన్ దాడి మీద రష్యా ఎలా స్పందిస్తుందోనని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నది. అది అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ మీద ఆధారపడి ఉంటుందన్నది ఒక తర్కం. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే పరిష్కరిస్తానని చెప్పిన సంగతి తెలిసిందే. ఫారిన్ పోలిసీ అనే పత్రిక సిఐఏలో రష్యా గురించి విశ్లేషణ చేసిన మాజీ డైరెక్టర్ జార్జి బీబీతో మాట్లాడింది. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకురావాల్సింది డోనాల్డ్ ట్రంప్ అని బీబీ చెప్పాడు. ఉక్రెయిన్ దాడి మీడియా ప్రత్యేకించి పశ్చిమదేశాల దృష్టిని పెద్దగా ఆకర్షించవచ్చు, రష్యా మీద పెద్ద ప్రభావం చూపుతుందని అనుకోవటం లేదు, దాని సామర్ధ్యాన్ని దెబ్బతీయదని, రెండు దేశాల మధ్య పెద్ద మార్పులు తెస్తుందని అనుకోవటం లేదన్నాడు.

రష్యన్ మిలిటరీ వైమానిక, పెద్దడ్రోన్ల దాడిని ఎలా ఎదుర్కోవాలా అన్నదాని మీదే భద్రత గురించి దృష్టి సారించింది తప్ప భూమి మీద నుంచి డ్రోన్లను ప్రయోగించి దెబ్బతీసే ఎత్తుగడల గురించి కేంద్రీకరించలేదన్నది ప్రాథమికంగా కనిపిస్తున్నది. తక్కువ ఎత్తులో సమీపం నుంచి దాడి చేసే చిన్న డ్రోన్ల గురించి దృష్టి సారించలేదు. ఇది ఒక్క రష్యాకే కాదు యావత్ ప్రపంచానికి ఒక మిలిటరీ గుణపాఠం. ఎలాంటి అనుమానం కలగకుండా రష్యన్ డ్రైవర్లు వాటిని ట్రక్కులలో వైమానిక స్థావరాల వద్దకు తీసుకు వెళ్ల గలిగారు. మాస్కోలోని ప్రధాన గూఢచార కార్యాలయం సమీపం నుంచే స్పైడర్‌వెబ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రిమోట్ కంట్రోలతో పని చేయించారని చెబుతున్నారు, నిర్ధారించుకోవాల్సి ఉంది. ఈ దాడి కారణంగా రెండు దేశాల చర్చల క్రమంలో మార్పు రాదని మరుసటి రోజే జరిగిన సమావేశం వెల్లడించింది. అయితే దీనికి, ఎవరికి వారు వేసే ఎత్తుగడలకు సంబంధం ఉండదు. ఈ దాడి తర్వాత పుతిన్‌పై ట్రంప్ పట్టు పెరుగుతుందని కొందరు భావిస్తున్నారు. ఇప్పటి వరకు రష్యాకు అనుకూలంగా పరిస్థితి ఉందని వేసిన అంచనాలను సవరించుకోవాలని సూచిస్తున్నారు. అందువలన రష్యా డిమాండ్ చేస్తున్న షరతులతో ఒప్పందానికి అంగీకరించే అవకాశం ఉండదని సూత్రీకరిస్తున్నారు. ఇంతకుముందే ఆ షరతులకు ట్రంప్ అంగీకరించలేదని, ఇప్పుడు మరింతగా వైఖరి గట్టిపడుతుందని అంటున్నారు. దాడికి ముందే గత కొద్ది రోజులుగా రష్యా మీద మరింత కఠిన వైఖరి తీసుకోవాలని, ఆంక్షల తీవ్రతను పెంచాలనే వత్తిడి ట్రంప్ మీద వస్తున్నది, ఐరోపా దేశాలు బహిరంగంగానే చెప్పాయి. పుతిన్ స్వయంగా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే కొత్త ఆంక్షలను అమలు జరుపుతామనే సందేశాన్ని పంపగలడని విశ్లేషకులు చెబుతున్నారు. కొద్ది వారాల క్రితం ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో జెలెన్స్కీతో మాట్లాడుతూ ప్రయో గించటానికి తురుపుముక్కలేవీ లేవని చెప్పిన సంగతి తెలిసిందే. నాటో ప్రధాన కార్యాలయంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఫిబ్రవరిలో మాట్లాడుతూ 2014కు ముందు కలిగి ఉన్న ప్రాంతాలన్నీ తిరిగి వస్తాయని ఉక్రెయిన్ భావించటం వాస్తవ విరుద్ధమన్నాడు. ఇప్పుడు ధ్వంసం చేశామని చెబుతున్న ఫైటర్‌లు రష్యా దగ్గర ఉన్నవాటిలో ఒక చిన్న భాగమే. రష్యా మిలిటరీ బలగంతో పోల్చితే ఉక్రెయిన్ ఏ మాత్రం పోల్చటానికి లేదు. అయినప్పటికీ మూడున్నరేండ్లుగా అది నిలిచి ఎదిరిస్తున్నది. కొందరు చెబుతున్నదాని ప్రకారం ఉక్రెయిన్ తన సమాచారం మొత్తాన్ని మైక్రోసాఫ్ట్‌కు తరలించింది. దాని క్లౌడ్ సేవలను ఉపయోగించుకుంది. పలు పశ్చిమ దేశాలు సమన్వయం చేసుకొని రష్యా మీద సైబర్‌దాడులు జరిపాయి. ఎలన్ మస్క్ స్పేస్‌ఎక్స్ కంపెనీ స్టార్‌లింక్‌ను అందచేసింది. ఇది ఉక్రెయిన్ సమాచార వ్యవస్థలను పటిష్టం కావించింది. మైక్రోసాఫ్ట్‌తో పాటు క్లౌడఫేర్, పాలన్‌టిర్ వంటి అనేక సంస్థలు సైబర్‌దాడుల్లో ఉక్రెయిన్‌కు తోడ్పడ్డాయి.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియోగించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు.

వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఏదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

# అసలు సిసలైన ప్రజాస్వామికవాది

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951–52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరఫున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏక సభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండే వి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతినిధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిం చాలని ఆ సందర్భంలో నిర్ణయిం చారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొన సాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 – సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతి కోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి – భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు. రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరా బాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృ త్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946–48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డ దానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరి లో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమా లను నిర్వహిస్తూనే ఆంధ్ర మహా సభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీర తెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు. తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించ రాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టాను సారం జీవించవచ్చునీ, అలాగే తన అస్థికలను గంగా నదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.

# హరిత ఆలోచనలతోనే మానవ మనుగడ

ఐరాస నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని 1973 నుంచి "యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (ఐరాస పర్యావరణ కార్యక్రమం)"ను నిరంతరం నిర్వహించడం కొనసాగుతూ వస్తున్నది. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే మనకు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికివేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు. 05 జూన్ 2025న ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "ప్లాస్టిక్ కాలుష్య వ్యతిరేక పోరాటం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం. ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించే విషయం కాదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అందరూ తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితం కోరుతూ జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా చూసుకోవడంతో పాటు పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యం. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి. మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

# హిందూ జాతీయవాది గోల్వాల్కర్

గురూజీగా ప్రసిద్ధులైన మాధవ్ రావ్ సదాశివ రావ్ గోల్వల్కర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు రెండవ సర్ సంఘ్ చాలక్.) గోల్వాల్కర్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా పరిగణించ బడ్డారు . ఆర్ఎస్ఎస్‌గా నేడు అందరికీ సుపరిచితమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బహు ముఖాలుగా విస్తరించడానికి కీలకమైన భూమిక పోషించినవారు గోల్వాల్కర్. " హిందూ రాష్ట్రం " అని పిలువబడే ఒక సాంస్కృతిక దేశం భావనను ముందుకు తెచ్చిన మొదటి వ్యక్తి, ఇది 'అఖండ భారత్ సిద్ధాంతం', భారత దేశంలోని ప్రారంభ హిందూ జాతీయవాద ఆలోచనాపరులలో గోల్వాల్కర్ ఒకరు. గోల్వాల్కర్ మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలోని రామ్‌టెక్‌లో మరాఠీ కర్హాడే బ్రాహ్మణ కుటుంబంలో సదాశివరావు, లక్ష్మీబాయి దంపతులకు ఫిబ్రవరి,19–1906 న జన్మించారు. ఆయన తండ్రి పేరు సదాశివ రావ్. తల్లి లక్ష్మీబాయి ఉపాధ్యాయిని. పుట్టినప్పుడు 'మాధవ్' అని పేరు పెట్టారు. ఒక వ్యక్తి పేరు, తర్వాత తండ్రి పేరు, ఇంటి పేరు జోడించడం మహారాష్ట్రలో సంప్రదాయం. అలా మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అయ్యారు. గోల్వల్కర్ బాల్యాన్ని నాగపూర్ లో గడిపారు. గోల్వాల్కర్ నాగ్‌పూర్‌లోని మిషనరీ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థ అయిన హిస్లోప్ కాలేజీలో చేరారు. కళాశాలలో, అతను క్రైస్తవ మతస్తులు హిందూ మతాన్ని అవమానించడంపై మండిపడ్డారు. హిందూ మతం రక్షణ కోసం తపించారు. గోల్వాల్కర్ హిస్‌లాప్ కాలేజీని వదిలి వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వ విద్యాల యంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని, 1929లో జీవశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. మదన్ మోహన్ మాలవీయచే ప్రభావితు డయ్యారు. గోల్వాల్కర్ సముద్ర జీవశాస్త్రంలో డాక్టరేట్ పొందేందు కు మద్రాసు వెళ్ళారు. ఆయన తండ్రి పదవీ విరమణ కారణంగా దానిని పూర్తి చేయలేక పోయారు. తర్వాత బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో మూడు సంవత్సరాలు జంతుశాస్త్రం బోధించారు. ఆయన గడ్డం, పొడవాటి జుట్టు, సాధారణ వస్త్రం కారణంగా విద్యార్థులు "గురూజీ" అని పిలిచారు. ఆయన జీవితాంతం అదే పేరుతో పిలువ బడ్డారు. గోల్వాల్కర్ నాగ్‌పూర్‌కు తిరిగి వచ్చి, 1937లో న్యాయ పట్టా పొందారు. హెడ్గేవార్, గోల్వాల్కర్‌పై ఎక్కువ ప్రభావం చూపారు. హెడ్గేవార్ ఆయనను లా డిగ్రీని అభ్యసించ మని ప్రోత్సహించారు. 1934లో, హెడ్గేవార్ ఆయనను నాగ్‌పూర్ ప్రధాన శాఖకు కార్యదర్శిగా (కార్యవాహ) నియమించారు. లా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించిన తర్వాత, హెడ్గేవార్ ఆయనకు అకోలా ఆఫీసర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పగిం చారు. అక్టోబరు 1936లో, గోల్వాల్కర్ పశ్చిమ బెంగాల్‌లోని సర్గాచి రామకృష్ణ మిషన్ ఆశ్రమం కోసం సన్యాసిగా మారడానికి తన న్యాయవాద అభ్యాసాన్ని, ఆరెస్స్ ను విడిచిపెట్టారు. అలా రామకృష్ణ శిష్యుడు మరియు స్వామి వివేకానంద సోదర సన్యాసి అయిన స్వామి అఖండానంద శిష్యుడు అయ్యారు. 1939లో, గురుదక్షిణ ఉత్సవంలో, గోల్వాల్కర్ తర్వాత ప్రధాన కార్యదర్శిగా ( సర్కార్యవాహ , ఆరెస్సెస్ లో ద్వితీయ ముఖ్యమైన స్థానం) హెడ్గేవార్ ప్రకటించి, హెడ్గేవార్ 21 జూన్ 1940న మరణించ డానికి ఒక రోజు ముందు, ఆరెస్సెస్ చీఫ్ గా ఉండమని కోరుతూ ఒక కాగితం ఇచ్చారు. జూలై 3న, నాగ్‌పూర్‌లోని ఐదుగురు రాష్ట్ర స్థాయి సంఘ చాలక్ (డైరెక్టర్లు) హెడ్గేవార్ నిర్ణయాన్ని ప్రకటించారు. గోల్వల్కర్ ఆర్.యస్.యస్. సర్ సంఘ్ చాలక్ అయ్యారు. 30 సంవత్సరాలకు పైగా ఆరెస్సెస్ నాయకులుగా, గోల్వాల్కర్ దానిని భారత దేశం లోని బలమైన మత – రాజకీయ సంస్థలలో ఒకటిగా చేసారు. దాని సభ్యత్వం ఒక మిలియన్‌కు పైగా విస్తరించింది. ఇది 50 ఫ్రంట్ ఆర్గనైజేషన్‌ల ద్వారా రాజకీయ, సామాజిక, మత, విద్యా మరియు కార్మిక రంగాలలోకి విస్తరించింది. సంఘ్ పరివార్ లోని అన్ని సంస్థల వెనుక గోల్వల్కర్ కృషి ఉంది. గురూజీ 1973 జూన్ 5న న నాగపూర్ లో కాన్సర్ తో మరణించారు.

# అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



జూన్ 4 అశ్వరావుపేట (ఉదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట శాస్త్రవేత్తలు డాక్టర్ జంపమ్మ మరియు డాక్టర్ శిరీష దమ్మపేట మండలం లోని వడ్లగూడెం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సూచించిన ఆరు ప్రధాన అంశాల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయంలో రైతులు తక్కువ యురియ వాడి సాగు ఖర్చు తగ్గించాలి, అవసరం మేరకు రసాయనాలు వాడి నేల ఆరోగ్యం కాపాడండి, రసీదులు భద్రపరచి కష్ట కాలాల్లో నష్టపరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి, పంట మార్పిడి పాటించండి- సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లని పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాల పై అవ గాహన కల్పించారు. వడ్లగూడెంలోని రైతులు తెల్ల దోమ ఉధృతి అధికంగా ఉందని తెలిపారు , ఆ తర్వాత రైతులు పంటల్లో భూసార పరీక్ష చేయించుకోవడానికి ఆసక్తి చూపించారు. భూసార పరీక్ష ఆధారంగా సిఫారసు చేసిన ఎరువులు వాడడం వల్ల రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు కూడా పొందుతారని డా, కె, శిరీష తెలిపారు. అశ్వరావుపేట లోని వ్యవసాయ కళాశాల లో భూసార పరీక్ష కేంద్రం నందు రైతులు తమ మట్టి నమూనాలు భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వాటి ఫలితాల అధారంగ సిఫారసు చేసిన ఎరువులు యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. అనంతరం డా జంబమ్మ మాట్లాడుతూ, సిపారసు చేసిన మేరకు ఎరువులు వాడాలని, రసాయనాల వాడాకంలో వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని కోరారు. సాగు నీటి యజమాన్యం గురుంచి వివరించారు.

ఈ కార్యక్రం గురుంచి కళాశాల విద్యార్థులు దివాకర్, కుమారి ధరని, మొదటి సంవత్సరం లో వ్యవసాయం గురుంచి తము తెలుసుకున్న విషయాల గురుంచి అభిప్రాయాలు రైతులతో పంచుకున్నారు. ఆ తరువాత వడ్లగూడెం రైతు భాను మరియు శ్రీ నూనె నాగ శ్రీను, మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఆయిల్ పామ్ సాగు గురుంచి కావాలని కోరారు. వ్యవసాయ మరియు ఉద్యాన వన శాకలు అందించే ప్రభుత్వ రాయితీల గురుంచి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు రైతులు కళాశాల విద్యార్థులు, గ్రామ పంచాయితీ కార్య దర్శి శ్రీ మురళి, పాల్గొన్నారు.

# దారా బాలరాజు సేవలు మరువలేనివి

## దారా బాలరాజు మృతి తీరని లోటు :అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క



మధిర జూన్ 4 (వుదయం ప్రతినిధి) మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు సంతాప సభలో పాల్గొన్న డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క దారా బాలరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయామని తెలిపారు. దారా బాలరాజు చేసిన సేవలు మరువలేనివి అని ఎదైనా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవాడిని అలాంటి నాయకుడు మన మధ్యన లేకపోవడం అత్యంతబాధాకరమైన విషయం అని తెలిపారు. బాలరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, అద్దంకి రవికుమార్, తూమాటి నవీన్ రెడ్డి, నిడమానూరు వంశీకృష్ణ, షేక్ జహంగీర్, కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా జిజేసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తాం:గోల్డెన్ జూబ్లీ ఆర్గనైజింగ్ కమిటీ.





మధిర జూన్ 04 (వుదయం ప్రతినిధి): మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ ఆదివారం ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 1970లో మధిర జూనియర్ కాలేజీ నిర్మాణం జరిగిందని ఈ కాలేజీలో 17 వేల నుండి 20వేల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించినట్లు వారు తెలిపారు.

ఈ కళాశాలలో చదివిన చాలామంది విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగారని వారంతా నేడు ప్రజా ఉపయోగకర కార్యక్రమాల్లో ఉన్నారని, వారంతా డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులుగా అనేక రంగాల్లో ఉండి పలు సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాక కళాశాలలో కొన్ని వేలమంది విద్యార్థులకు విద్యను అందించిన గురువులను గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో పూర్వ విద్యార్థులతో పాటు వీరంతా పాల్గొన నున్నట్లు వారు తెలిపారు.దీనికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కార్యాచరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ వేడుకలను ఐదు కమిటీల ఆర్గనైజింగ్ లో నిర్వహిస్తున్నట్లు ఆయా కమిటీలు వారి బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఫుడ్ కమిటీ, కల్చరల్ కమిటీ, సావనీర్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీ లతో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రానున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఎదురు కాకుండా పలు చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. కొన్ని వేల మంది విద్యార్థులు ఉల్లాసంగా గడపటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. వర్షం పడినా ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కారు పార్కింగ్ కు ప్రత్యేక స్థలం కేటాయించినట్లు తెలిపారు. వివిధ బ్యాచులవారు ప్రత్యేకంగా ఉండడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ ముఖ్య సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర రావు, అద్దంకి విప్లవ కుమార్, మిరియాల వెంకటరమణ గుప్త, మల్లాది వాసు, బోయపాటి వెంకటేశ్వరరావు, బెజవాడ రవిబాబు, ఎం ఏ రహీం, మక్కెన నాగేశ్వరరావు మువ్వా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఎమ్మెల్యే కు చెప్పిన పట్టించుకోవడం లేదు నారాయణపేట ఆర్టీసీ డిఎం లావణ్య




నారాయణపేట టౌన్ జూన్ 4(వుదయం ప్రతినిధి) నారాయణపేట ఆర్టీసీ బస్టాండ్ లో మున్సిపల్ అధికారులు నిర్మించిన మరుగుదొడ్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ల దృష్టికి తీసుకుపోయి చెప్పిన పట్టించుకోవడంలేదని నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య అన్నారు. స్థానిక డిపో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆర్టీసీ సంస్థ నుండి మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని వాటితో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి కాంటాక్ట్ పద్ధతిలో అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. కాగా ప్రస్తుతం బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ అధికారులు నిర్మించిన వాటిని వెంటనే తొలగిస్తే కొత్త మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టవచ్చని ఆమె తెలిపారు వీటిని వెంటనే తొలగించాలని మరోసారి కలెక్టర్ ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు యాదగిరిగుట్ట, అరుణాచలం, వరంగల్, చిలుకూరు బాలాజీ స్వామి మందిరాలకు ప్రత్యేక బస్సులను బుకింగ్ చేసుకోవచ్చని ఆమె సూచించారు.

# వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులకు భూమిపూజ



చంద్రుగొండ, జూన్ 04: (వుదయం ప్రతినిధి ) చంద్రుగొండ మండలంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన సీతాయిగూడెంలోని వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులకు బుధవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ భూమిపూజ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రాజెక్టు అలుగు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.33కోట్లు నిధులు మంజూరి చేయటం జరిగిందన్నారు. అలుగు నిర్మించటంతో పాటు, ఆయకట్టు సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నాడు. తొలుత సీతాయిగూడెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గొని,రైతుల వద్ద నుండి ధరఖాస్తులు స్వీకరించాడు. కార్యక్రమంలో ఇరిగేషన్శాఖ ఎస్ఈ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్కుమార్, డీఈ క్రిష్ణశంకర్, ఏఈ నరసింహరావు, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపిడిఓ అశోక్, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న, పంచాయతీరాజ్శాఖ డిఈ సైదులెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# పేదరికం విద్యార్థి విజయానికి అడ్డు కాదు:భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి



మధిర జూన్ 4 (వుదయం ప్రతినిధి) పేదరికం విద్యార్థి విజయానికి అడ్డు కాదని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి అన్నారు. జేఈఈ అడ్వాన్సుడ్ లో జాతీయస్థాయిలో 3000 ర్యాంకు సాధించిన పాగి శశాంక్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ చదువుకు మించిన సంపద లేదన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని భవిష్యత్తులో శశాంక్ మంచిగా చదివి ఐఏఎస్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# గంగమ్మ తల్లి బోనాల జాతర.




జగిత్యాల జూన్ 04 (వుదయం ప్రతినిధి) గంగమ్మ తల్లి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి రూపమని జగిత్యాల పట్టణ వాణి నగర్ బిగ్ బజార్ బోయవాడ పురానిపేట లో గంగమ్మ తల్లి బోనాలను అంత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు అనంతరం గంగమ్మ తల్లికి బోనాన్ని నైవేద్యాన్ని సమర్పించుకున్నారు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# ఆదర్శ గాయకుడు ఎస్పీ బాలు

నారాయణపేట టౌన్ జూన్ 4(వుదయం ప్రతినిధి) నేటికళాకారులకు స్ఫూర్తి ఎస్పిబాలు అని 12బాషల్లో తన సుమధుర కంఠంతో 40వేలకు పైగా తన గీతాలను ఆలాపించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత గాయకులు ఎస్పి బాలుఅని సృష్టి ఉన్నంత వరకు బాలు పాటలు బ్రతికి ఉంటాయాని ప్రముఖ జనరల్ ఫిజి షియన్ గందే కార్తీక్ కుమార్ అన్నారు. బుధవారం బాలకేంద్రంలోబాలు 79వ జన్మదిన వేడుకలు బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడిన సుమధుర పాటలను చిన్నారులకు గుర్తు చేశారు. ప్రతి చిన్నారి చిన్ననాటి నుండే పాటలను పాడడం నేర్చుకొని బాలు స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.

# ఒక మార్పు... అభివృద్ధికి మలుపు.



మెట్ పల్లి జూన్ 04 (వుదయం విలేఖరి) 100 ప్రణాళికలో భాగంగా మెట్పల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద త్రాగు నీరు క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని తాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరిగిందని ప్రతి వార్డులో త్రాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లైన్ కానటువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏఈ దీపక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఇంచార్జ్ పిట్టర్ ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో

## అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత



జూన్ 4 ములకలపల్లి, (వుదయం ప్రతినిధి): అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పైన ఐసిడిఎస్ మంత్రి సీతక్క ను ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 8ని సవరించాలని, మినీ టీచర్స్ పెండింగ్ వేతనాలు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, ఇతర హామీలపైన మంత్రి తో చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మంత్రి సీతక్క గారు స్పందిస్తూ జీవో నెంబర్ 8ని వెంటనే సవరిస్తామని, 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులందరికీ పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వర్తించే విధంగా ప్రత్యేకంగా సర్కులర్ ఇవ్వాలని కోరగా అదేవిధంగా సర్కులర్ ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. మినీ టీచర్స్ 11 నెలల పెరిగిన వేతనాలు ఏరియర్స్ చెల్లించడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కారుణ్య నియామకాలు కూడా ఇచ్చే విధంగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు తప్పకుండా చెల్లిస్తామని, కాకపోతే ఆర్థిక పరిస్థితి బాలేదు కాబట్టి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కొంత ఓపికతో ఉండాలని, దసరా సందర్భంగా రెండవ దఫాలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరగా ఈ అంశాన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పి.మంగ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క, రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమాకుమారి, ములుగు జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు సరోజని, జిల్లా అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ, ధనలక్ష్మి, రుక్మిణి సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యకై సర్క్యులర్ జారీ

-నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వర్తింపు

-టీయూడబ్ల్యూజే (హెచ్ 143) వినతిపై స్పందించిన డిఇఓ

-టీయూడబ్ల్యూజే(హెచ్ 143) హర్షం



నాగర్ కర్నూల్ జూన్ 04(వుదయం ప్రతినిధి) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఇద్దరికీ ఉచిత విద్యను అందించే విధంగా బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ బాబు సర్క్యూలర్ ను జారీ చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( హెచ్-143) యూనియన్ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు సర్కులర్ జారీ చేయాలని కోరిన వెంటనే మరుసటిరోజే ప్రొసీడింగ్ ఆర్ సి నెంబర్ %బా%8/2057/2025 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ఈ సర్క్యులర్ నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్,కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తుంది. డీఈవో రమేష్ బాబు జర్నలిస్టుల పిల్లల చదువు కోసం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారికి టియుడబ్ల్యుజే (హెచ్ 143) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర రావు,రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, యూనియన్ సీనియర్ నాయకులు శేఖరాచారి నాగర్ కర్నూల్ జిల్లా ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు లు కృతజ్ఞతలు తెలిపారు.

**-యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు**

జర్నలిస్టు పిల్లలకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) యూనియన్ నాయకులు సంప్రదించి సర్క్యులర్ జారీ చేయించడం పట్ల జిల్లాలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలకు జీవో వర్తించే విధంగా కృషిచేసిన టియుడబ్ల్యుజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, ఐజేయు జాతీయ నాయకులు జెమిని సురేష్, హెచ్,ఉమా శంకర్, రాష్ట్ర నాయకులు 6టీవీ శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్ర శేఖర్ రావు, రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ఫోటో జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు తో పాటు సహకరించిన సీనియర్ జర్నలిస్టులకు, యూనియన్ కార్యవర్గ సభ్యులకు నాగర్ కర్నూల్ జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో వీడియో జర్నలిస్టులు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు సర్క్యులర్ జారీ చేయించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణానికి దూరంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం గత పాలకుల నిర్ణయామే.

## ప్రజల ఆరోగ్యంపై రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షాలు సలహాలు,సూచనలు ఇస్తే స్వీకరిస్తా

## ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి.



నారాయణపేట టౌన్ జూన్4(వుదయం ప్రతినిధి) మెడికల్ కాలేజీ నిర్మాణం అంటూ జిల్లా ఆసుపత్రి కోసం మంజూరైనా కొత్త భవనంను పట్టణానికి దూరంగా (అప్పక్ పల్లి దగ్గర) గత పదేళ్లు పరిపాలించిన పాలకుల నిర్ణయమేనని అక్కడ నిర్మించడం వల్లే నేడు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురైతున్నయని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు అప్పక్ పల్లి గ్రామం దగ్గర కట్టింది మెడికల్ కాలేజీ కాదని,అది జిల్లా ఆసుపత్రి భవనమన్నారు.ప్రస్తుతం మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉందన్నారు.మెడికల్ కాలేజీ విద్యార్థుల సౌకర్యం కోసం ప్రస్తుతం అందులో క్లాస్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.గత మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి పర్యటనలో శిథిలావస్థలో ఉన్న జిల్లా ఆసుపత్రి గురించి వారి దృష్టికి వచ్చిందని, వెంటనే ఆసుపత్రిని అప్పక్ పల్లి దగ్గరకు తరలించాలని ఆదేశించారన్నారు.కానీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చేయలేదన్నారు. కానీ ప్రస్తుతం నారాయణపేట పట్టణంలో ఉన్న పాత హాస్పిటల్ వరుసగా కురుస్తున్న వర్షాలకు పెచ్చులు ఊడి పడి,శిథిలావస్థకు చేరిందని,వర్షం నీరు లోపటికి చేరుతుండటంతో ఈభవనంలో హాస్పిటల్ కొనసాగించడం ప్రమాదమని ఇంజనీర్లు పేర్కొనడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని కొనసాగించేందుకు సరైన బిల్డింగ్ వసతి లేక పోవడం చేతనే గత్యంతరం లేక తప్పని పరిస్థితిలో జిల్లా ఆసుపత్రిని అప్పక్ పల్లి దగ్గర ఉన్న ఆసుపత్రి భవనంలోకి మార్చడం జరిగిందన్నారు.ఆసుపత్రి మార్చక పోతే పెచ్చులుడి అనుకోని సంఘటనలు జరగక ముందే,రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని మార్చడం జరిగింది, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.ఆసుపత్రిని మార్చొద్దని కొందరు ప్రతిపక్ష పార్టీ నాయకులు సూచనలు చేస్తున్నారని,ప్రజల ఆరోగ్యంపై ఏ విధంగా ముందుకు వెళ్లాలో సలహాలు ఇస్తే స్వీకరిస్తానన్నారు.పట్టణానికి దూరంగా జిల్లా ఆసుపత్రిని తరలించడం వల్ల రోగులకు రవాణా ఇబ్బందులు తప్పవని, వాటిని అధిగమిస్తూ రోగులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఆసుపత్రి దగ్గర వరకు వెళ్లే విధంగా, అత్యవసర సమయంలో తన కృషి తో స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా జిల్లా ఆసుపత్రి కి అందించిన రెండు అంబులెన్స్ ల ద్వారా రోగులకు వైద్యం సహాయం అందించే ఏర్పాటు చేస్తామన్నారు.ప్రస్తుతం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవన సముదాయంలో బాగున్నా బిల్డింగ్ ను గుర్తించి,అందులో కొన్ని వైద్య సేవలు అందించేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. నారాయణపేట మెడికల్ కాలేజీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల విలువ చేసే సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓ డాక్టర్ గా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా భవిష్యత్తులో నర్సింగ్ కాలేజీ,కంటి,చెవి,ఇతరత్ర వైద్య విద్యాను ఏర్పాటు చేస్తూ ఈ ప్రాంతాన్ని మెడికల్ హాబ్ గా మారుస్తామన్నారు. ప్రజలు ప్రతిపక్ష పార్టీల నాయకులు వైద్య,ఆరోగ్యవిషయల్లో తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రభుత్వానికి, అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.

# వారి సేవలు అపూర్వం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్



నారాయణపేట టౌన్ జూన్4(వుదయం ప్రతినిధి) ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ చేసిన వారి సేవలు అపూర్వమని నారాయణపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (1981-83) బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేశారని ఆయన అన్నారు.ముగింపు సందర్భంగా ఆయన వారి సేవలు ఆపూర్వం, అమోఘం, అందరికీ ఆదర్శనీయము అన్నారు. దాదాపు 330 మంది విద్యార్థులలో సగం మంది 108 మంది దంపతులతో కూడిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం20లో నిర్వహించి ఒక చరిత్ర సృష్టించగా, తదనంతరం వారంతా ఒక సమూహంగా ఏర్పడి సేవా కార్యక్రమాల రూపకల్పన చేసి 2021 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరము ఎండాకాలంలో ఉగాది నుండి ఏరువాక పూర్ణం వరకు నారాయణపేట ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని అన్నారు. అదే చలివేంద్రంలో ప్రతి బుధవారము వ్యక్తిగతంగా 11 గంటల నుండి రెండు గంటల వరకు మజ్జిగ ను కూడా ఉచితంగా పంపిణీ చేయడం విశేషమని ఆయన అన్నారు. ఇంటర్ గ్రూపులో చదివిన దివంగత కేపీ దత్తాత్రేయ రైల్వే డిపార్ట్మెంట్ వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కోన వెంకటేష్, తిరుమల వాటర్ కోనమోహన్ మామాస్ ఫుడ్ కోర్ట్ ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ మేడం ప్రభాకర్, నిర్వాహకులు మీలగిరిరావు కాంబ్లే విహెచ్పి పట్టణ మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కొల్లంపల్లి సత్యనారాయణ, ఆర్టీసీ కండక్టర్ రిటైర్డ్ డి సత్యనారాయణ, కారుముంగి ఆనంద్, ఈ వెంకట నరసింహారెడ్డి,సుతారి సత్యనారాయణ రెడ్డి, సాక సాయిబాబా లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట పాలన అంతం మంచి పాలన కు నాంది వాసంశెట్టి సత్యం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (వుదయం ప్రతినిధి) నవ్యాంధ్ర రాష్ట్రానికి జన రంజక, సుపరిపాలన అందించి ప్రభుత్వాన్ని బలపరిచిన రోజు. దుష్టపాలన అంతం మంచి పాలనకు నాంది పలికిన రోజు అని వాసంశెట్టి సత్యం అన్నారు రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించిన రోజు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన రోజు. గత ఏడాది జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు. రామచంద్రపురం నియోజవర్గానికి మనసున్న మారాజు వాసంశెట్టి సుభాష్ ను భారీ మెజార్టీతో గెలిపించిన రోజు. అంతటి విశేషమున్న ఈ పండుగను బుధవారం రామచంద్రపురం నియోజవర్గ కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు. కేకు కోసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి ఒక పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకున్నారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామచంద్రపురంలోని మంత్రి సుభాష్ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు భారీ ర్యాలీగా మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ కు చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. అనంతరం రాజగోపాల్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే జరగడం పట్ల వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ఏడాది కాలంలో రూ.125 కోట్లతో మంత్రి సుభాష్ అభివృద్ధి చేసి చూపించారన్నారు.ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక పిల్లి పిల్ల కాకులు అవినీతి, అక్రమాలు అంటూ ప్రేలాపనలు, ఆరోపణలు వాగుతున్నారన్నారు. దమ్ముంటే అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఒక్క కూటమి ప్రభుత్వమే ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలదని నమ్మిన ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటుతో భారీ విజయం ఇచ్చారన్నారు. కూటమి ఇచ్చిన ఎలక్షన్ హామీలన్నీ ఏడాదిలోపే 70 శాతం పైగా అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమిపాలనపై మతి చలించి, పిచ్చివాగుడు మాట్లాడుతూ వెన్నుపోటు దినం అంటూ సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులు, ఏడాదిలో చేసి చూపించడం వెన్నుపోటా..! హామీలన్నీ అమలు చేయడం వెన్నుపోటా..! అసలు వెన్నుపోటు అంటే ఏంటో అర్థం తెలుసా.. ప్రజలను నమ్మించి మోసం చేసిన మీది వెన్నుపోటు.. అభివృద్ధిని పక్కనపెట్టి.. అన్యాయాలు, అక్రమాలు చేసి నమ్మిన ప్రజలను మీరు వెన్నుపోటు పొడిచారు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి పార్టీ ప్రజల ఆగ్రహానికి గురై ఏడాది అయింది.. వైసిపి పార్టీ చచ్చిన రోజని, భూస్థాపితం అయ్యిందని సంవత్సరికం చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోపే అమలు చేయడ శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రజలను, తల్లిని, చెల్లిని, నిరుద్యోగులను, ఎస్సీ,ఎస్టీ, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసి మాట తప్పి, వెన్నుపోటు పొడిచిన జగన్ ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత నిధులను వెచ్చించి కష్టాల్లో, బాధల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గతంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుసని ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి




బిబిపౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి బెల్లంపల్లి, జూన్04 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి అని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు %డ% మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార జాతా రెండో విడతలో భాగంగా మంచిర్యాల జిల్లాలో తాండూర్ ఐబి చౌరస్తాలో జాతా నిర్వహించారు . వారికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)మంచిర్యాల జిల్లా కమిటీ స్వాగతం పలికింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.అంతరాలు లేని చదువులకై అందరం మాట్లాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చదువుల్లో మార్పు రావాలి. ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, ఒకే కళాశాలలో, ఒకే యునివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర స్పందన వేదిక పనిచేస్తుందనీ అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులు/కళాశాలలు/యునివర్సిటీలు బడుగుల పిల్లల కొరకే అన్న చందంగా మారింది. చదువును ఎంత పెట్టి కొనగలిగే వారికి, అంత ఫీజుతో ప్రైవేటు రంగములో బడులు/కళాశాలలు/ యునివర్సిటీలు వచ్చాయి. ఎంత డబ్బు ఫీజుగా చెల్లించగలిగితే అంత గొప్ప చదువులు లభిస్తాయనే ప్రైవేటు విద్యా సంస్థల ప్రచారము, తల్లింద్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అధికాదాయ వర్గాలకు ఈ విధానము తమ ఆర్థిక హోదాను (దర్జాను) చూపించుకోవడానికి బాగా ఉపకరిస్తుంది. మధ్యతరగతి తల్లిదండ్రులకు ప్రాణసంకటంగా మారి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చలేక, ప్రైవేటు ఫీజులతో అప్పులపాలవుతున్నారు. దిగువ తరగతి తల్లిదండ్రులు ప్రైవేటు దిక్కు చూడలేక, 77 ఏండ్ల స్వతంత్ర భారతములో మా బ్రతుకులు ఇంతేనని ప్రభుత్వబడులలో / కళాశాలల్లో యునివర్సిటీలలో తమ పిల్లలను చేర్పిస్తున్నారు.భారత రాజ్యాంగము అమల్లోకి వచ్చి 75 ఏండ్లు దాటింది. "భారత ప్రజలమైన మేము ఈ రాజ్యాంగము ద్వారా పాలన చేసుకొని భారత సమాజములో గల ఆర్థిక, సామాజిక అంతరాలను క్రమంగా తగ్గించుకుంటామని 1950 జనవరి 26న అనుకున్నాము." ఆచరణలో చూస్తే సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గకపోగా, ఈ అంతరాలను సుస్థిరం చేయడానికి తోడ్పడే విధంగా చదువుల్లోనే అంతరాలు సృష్టించగలిగిన ఘనత స్వాతంత్ర్య భారతంలో సాధించగలిగాము. ఎందుకిలా జరిగింది? చదువులపట్ల ప్రజలకున్న నిర్లిప్తత. ప్రజాసమూహాలను చైతన్యపరిచే నోరున్నవారు తమ పిల్లలను ఏదో రకంగా ప్రైవేటులో చదివించుకోవటం, ప్రభుత్వ బడి/కళాశాల/ యునివర్సిటి బాగు కొరకు మాట్లాడకపోవటం, కార్యాచరణ చేయకపోవటం వల్లనే ఈ స్థితికి చేరింది.2023 డిసెంబర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వము ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాశాఖను నిర్వహిస్తున్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి చైర్మన్ గా, ఇంకనూ ముగ్గురు సభ్యులతో "తెలంగాణ విద్యా కమిషన్" నియమించారు. ఈ కమిషన్ ఫిబ్రవరి 2025లో పాఠశాల విద్యలో తీసుకురావలసిన మార్పుల గురించి 21 పేజీల రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు.తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు వెలుగులో ఈ క్రింది చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలల్ని " రీ-ఆర్గనైజ్" చేసి ఇతర ఆవాసాల నుండి బడికి రావలసిన విద్యార్థుల కొరకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపీ మంగా, ఏ నాగమణి, ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రపాణి, జిల్లా బాధ్యులు శివానంద్ , సిఐటియు జిల్లా కార్యదర్శి దాగం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు అందజేత

**నెరవేరుతున్న పేదవారి సొంతింటి కల.**
**అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి జూన్ 04 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ 1,4,21,22,23,24 వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెటింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన.

## ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్.



ఖానాపురం జూన్ 4 (వుదయం ప్రతినిధి) ఇండ్లు లేని నిరుపేదలకు తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ అవగాహన కల్పించారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంచార్జి ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీవో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణమును ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మాత్రమే ఇంటిని నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు తెలుపుతూ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు మాత్రమే నాలుగు విడుదులలో ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వపరంగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని తెలుపుతూ, బేస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తయిన తర్వాత మొదటి విడతగా లక్ష రూపాయలు ఖాతాదారుని ఖాతాలో జమవుతాయని, రెంటల్ లెవల్ పూర్తికాగానే మరో లక్ష రూపాయలు ఖాతాదారుని ఖాతాలో జమవుతాయని, స్లాబ్ పూర్తయిన తర్వాత మరో రెండు లక్షలు ఖాతాదారుని ఖాతాలో జమవుతాయని, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఖాతాదారుని ఖాతాలో జమ అవుతాయని ఇన్చార్జి ఎంపీడీవో లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు గ్రామపంచాయతీ అటెండర్ శేఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ దాసి నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు.



కుత్బుల్లాపూర్, జూన్ 4,(వుదయం ప్రతినిధి),బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి పాల్గొని డాక్టర్ దాసి నాగరాజుని శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి, గిరి వర్ధిన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి డాక్టర్ దాసి నాగరాజు అని, కారుణ్య వెల్ఫేర్ సంస్థ స్థాపించి ఎంతో మంది నిరుపేదలకు తనకు తోచిన విధంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని కొల్లి మాధవి అభినందించారు. దాసి నాగరాజు భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

అనంతరం డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ తన జీవితం పూర్తిగా ప్రజా సేవకే అంకితం చేయబడిందని, కార్పొరేషన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలను త్వరలో రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, నరేంద్ర చౌదరి, పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, ఎస్సీ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు పద్మ ప్రసాద్, రవియాదవ్, కార్పొరేషన్ బిజెపి నాయకులు కార్తీక్, నారాయణ మూర్తి, డాక్టర్ శ్రీనివాస్, నరేష్ గుప్తా, మైలారం అశోక్, సురేష్, మాల మహానాడు నాయకులు అమృతయ్య, ఎం.ఆర్.పి.యస్ నాయకులు సంజీవ్, వెంకటేష్ ముదిరాజ్, సన్రైజ్ ఎంటర్ప్రైజెస్, క్యూబికల్ కంఫర్ట్ సొల్యూషన్స్ స్టాఫ్ సభ్యులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**
**కామ్రేడ్ బాల నరసింహ**




నారాయణపేట టౌన్ జూన్ 4(వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ గత 100 సంవత్సరాలుగా పేదల పక్షాన అండగా నిలిచి అలుపెరగని రాజీలేని పోరాటాలు నిర్వహించిందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో జరిగిన సీపీఐ జిల్లా కౌన్సిల్సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తూ నియంత పాలన సాగిస్తున్నారని నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై అధిక పన్నులు వేస్తూ భారం మోపుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలకు దేశం సంపదను దోచిపెడుతున్నాడని ఆరోపించారు. అడవులలో ఉన్న ఖనిజ సంపదపై దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న గిరిజనులను ఆదివాసీలను వారికి అండగా ఉంటున్న భారతదేశ పౌరులైన మావోయిస్టులను మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కంగారు పేరుతో బూటకపు ఎన్ కౌంటర్ చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందని ద్రాక్ష లాగా మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకొని వెనుకబడిన నారాయణపేట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ అవినీతికి తావు లేకుండా గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా పేద ప్రజలకు న్యాయం చేయాలని జిల్లాల్లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ, సంతోష్,వెంకటేష్, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవ వేడుకలు.



కుత్బుల్లాపూర్, జూన్ 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125 డివిజన్ దేవేందర్ నగర్ తమిళ్ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, తమిళ్ బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల కు బోనస్ వెంటనే రైతు ఖాతాలో జమచేయాలి.



కోరుట్ల జూన్ 03 (వృదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి బోనస్ ఇవ్వనందున వెంటనే రైతుల ఖాతాలో బోనస్ జమ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి తో పాటు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు పిడుగు ఆనంద్ రెడ్డి గాంధారి శ్రీనివాస్ కంటి రాజ్యం కథలాపూర్ మహేష్ కాసోజి ప్రతాప్ గడ్డం జీవన్ రెడ్డి తెడ్డు మహేష్ కోరుట్ల రాజేష్ అన్నం మహేష్ గంగ మల్లయ్య శాంతారాం తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ.
## గ్రామ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్.



ఖానాపురం జూన్ 4 (వృదయం ప్రతినిధి) మండలంలోని రంగాపురం గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం మంజూరు అవుతాయని గ్రామ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్ గ్రామస్తులకు తెలిపారు. మొదటి విడతలోని మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సలహా సూచన మేరకు బుధవారం గ్రామంలోని లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంజూరు పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబితాబేగం, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బండి శీను, సొగల ఉపేంద్ర, గొల్లపూడి పుష్పలత, నాయకులు కందుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన...

## ఎండపల్లి గొల్లపల్లి వెల్గటూర్ మండలాల్లో తెలంగాణ భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన...
## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల జూన్ 04 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట్ వెల్గటూర్ మండలంలోని మొక్కరావుపేట్ గోల్లపెల్లి మండలంలోని దట్నూర్ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను బుధవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం%–%2025 భూభారతి నియమావళి%–%2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి భూ భారతి రెవెన్యూ సదస్సులు జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయి ఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారు రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా రూపొందించాలని అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఎండపల్లి వెల్గటూర్ గోల్లపెల్లి తహసీల్దార్ లు ఎంపీడీవోలు రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అందరి సహకారంతో ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలి.

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 04 (వృదయం ప్రతినిధి) ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ధార్మిక కార్యక్రమాలను ఐకమత్యంగా అందరి సహకారంతో కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు బుధవారం ధ్యాన మందిరం నిర్మాణం చివరి దశకు చేరుకున్న సందర్భంగా కొద్ది రోజుల్లో పూర్తి కానున్న నేపథ్యంలో మంచి రోజును పురస్కరించుకొని పుణ్యాహవాచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వీధి కుటుంబ సభ్యునిగా తనకెంతో ఆనందంగా ఉందని బ్రాహ్మణులలో చాలామంది నిరుపేదలు ఉన్నారని వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి విద్యా మందిరం ఉపయుక్తంగా ఉంటుందని నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు అంతేకాకుండా ధ్యాన మందిరం ఈశాన్య భాగంలో ప్రాచీనమైన ఇంటి నిర్మాణం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే దాన్ని తొలగించడానికి సంబంధిత అధికారులకు తెలియజేసి శిథిలావస్థ నిర్మాణాన్ని తొలగించాలని రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా నిర్మాణ తొలగింపుకై కలెక్టర్కు సమాచారం అందించి మున్సిపల్ సిబ్బందితో ఈవో సురేందర్ ఎండోమెంట్ పై అధికారులకు తెలియజేసి శిథిలావస్థ శిథిలాలను తొలగించాలని సూచించారు ఈ సందర్భంగా నిర్వహించిన వైదిక క్రతువులో పాల్గొని బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని పొందారు మునుముందు ధ్యాన మందిరం కు కావలసిన అవస్థాపన సౌకర్యాల కోసం తన వంతు కృషి చేయగలనని బ్రాహ్మణ బంధువులు అందరూ కూడా దాతల సహకారం పొంది ధ్యాన మందిరం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శ్రీనివాస్ మోతే ఉమాకాంత్ శర్మ మందిరం భారవి శర్మ మేడిపల్లి శ్రీనివాస్ శర్మ చంద్రశేఖర్ శ్రీధర గణపతి పార్థసారథి శర్మ వేణుగోపాల్ శ్రీనివాస్ కార్తీక్ కిరణ్, ఈవో సురేందర్ వార్డు నాయకులు అను మల్ల రఘు భాస్కర్ శర్మ రాజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# దర్బార్ స్ట్రీట్ కాఫీ షాప్ ను ప్రారంభించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల జూన్ 04 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త మున్సిపల్ వద్ద సంకు అఖిల్ దర్బార్ స్ట్రీట్ కాఫీ షాప్ ను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



మెట్ పల్లి జూన్ 04 (వృదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 21వ పూర్తి అధ్యక్షుడు గుండవేణి శేఖర్ సోదరుడు గుండవేణి రమేష్ వివాహం మెట్పల్లి పట్టణ వాసవి గార్డెన్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల పొలం బాట



పెద్దవంగర, జూన్ 4 (వృదయం ప్రతినిధి): రైతుల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బట నిర్వహిస్తున్నారు. మండలంలోని కాన్వాయ్ గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రమేష్ బాబు మాట్లాడారు. విద్యుత్ శాఖ తరఫున విద్యుత్ శాఖ –పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నరు. రైతులు ప్రమాదాల బారిన పడకుండా తగు సూచనలను సూచించడం జరిగిందన్నారు . లూజ్ లైన్లో గాని విరిగిపోయిన స్తంభాలు గాని తెగిపడిన తీగలు గాని ఏమైనా ఉంటే సంబంధిత లైన్మెన్ దృష్టికి తేవాలని సూచించారు కాన్వాయ్ గూడెం లోని ఓవర్ లోడ్ తో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీని పెంచి రైతుల సమక్షంలోప్రారంభించరు. ఈ కార్యక్రమంలో వెంకన్న లైన్ స్పెక్ట%తీ%, రవికుమార్ లైన్మెన్ అంజనా చారి, పాషా తదితరులు రైతులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో రెండో రోజు భాగంగా.

## రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన రెవెన్యూ అధికారులు.



పర్వతగిరి, జూన్ 4 ( వృదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా రెండవ రోజు భూభారతి సదస్సు బూర్గుమడ్ల, రావూరు గ్రామాలలో నిర్వహించారు. బూరుగుమడ్ల రెవెన్యూ గ్రామంలో డిప్యూటీ తాసిల్దార్ హారతి హాజరైనారు. డిప్యూటీ తహసిల్దార్ హారతి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి కొత్త చట్టంలో రైతులకు భూ సమస్యలు ఉన్నచో దరఖాస్తులు ఇవ్వవలసిందిగా కోరారు. రైతులు స్పందించి 126 రైతులు దరఖాస్తులు పెట్టుకున్నారని డిప్యూటీ తాసిల్దార్ హారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టేట్ సూర్య సూర్య మిత్ర పంచాయతీ కార్యదర్శి కిరణ్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# దుర్గా మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల జూన్ 04 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద గల శ్రీ దుర్గా దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ దుర్గా మాత దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్పాదక ఉత్పత్తిలో తెలంగాణకు సింగరేణి ఆయువు పట్టు

## –తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గురిజాల రవీందర్



రామకృష్ణాపూర్, జూన్ 04 (వృదయం ప్రతినిధి) సింగరేణి సంస్థ ఒక రత్న గర్భ అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, క్యాతనపల్లి మాజీ సర్పంచ్ గురిజాల రవీందర్ రావు అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సివి రామన్ పాఠశాలలోఅడ్వకేట్ కస్తూరి శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి లో ఓపెన్ కాస్ట్ గనులు వచ్చి ఈ ప్రాంతాన్ని బొందలగడ్డ చేస్తదని నేను ఓపెన్ కాస్ట్ ను వ్యతిరేకిస్తే నా ఉద్యోగాన్ని సంస్థ తీసివేసింది అని,సింగరేణి కార్మికులు,కార్మికేతరులు, చిరు వ్యాపారుల కొరకు అనేక ఉద్యమాలు చేశానని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో రామకృష్ణాపూర్ పట్టణం కనుమరుగవుతుందేమోనని బాధను వ్యక్త పరిచారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగి,అత్యధిక కార్మికులు సింగరేణి సంస్థ లో పని చేసే వారని గుర్తు చేశారు. అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదకత సింగరేణి సంస్థ సాధించి తెలంగాణకు ఒక ఆయువుపట్టుగా నిలిచిందని అన్నారు. మందమర్రి ఏరియాలో మ్యూజియం ఏర్పాటు చేస్తే అధికారుల, కార్మికుల ఫోటోలు, ప్రతి ఒక్కరి ఫోటోలు, సంస్థలో వాడే వస్తువులు మ్యూజియంలో ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు చూసుకునే అవకాశం ఉంటది కాబట్టి మ్యూజియం అవసరం అని, కొంతమందికి ఉపాధి అవకాశాలు కూడా కలిసొస్తాయని అన్నారు. సింగరేణి లో నాటిన మొక్కలు మరెక్కడా నాటలేదని అన్నారు. కొత్తగూడెం, మందమర్రి ,భూపాలపల్లి మూడు ఏరియాలలో మూడు మ్యూజియాలు ఏర్పాటు చేసేలా సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని కోరుతున్నామని,దేశంలోని వివిధ సంస్థలకు మ్యూజియాలు ఉన్నప్పుడు సింగరేణి సంస్థ కు ఎందుకు ఉండకూడదని అన్నారు. మ్యూజియాలు ఏర్పాటు చేస్తే వాటి ముందు విలియం కింగ్ కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థను కోరుతామని తెలిపారు.

# రైతుల సమస్యలకు పరిష్కారం చూపడమే భూ భారతి లక్ష్యం.

## డిప్యూటీ తహసిల్దార్ రాజారేణుక.



ఖానాపురం జూన్ 4 (వృదయం ప్రతినిధి) రైతుల భూముల సమస్యలకు పరిష్కారం చూపడమే భూ భారతి చట్టం లక్ష్యమని డిప్యూటీ తాహసిల్దార్ రాజారేణుక మండల రైతులకు తెలిపారు. మండలంలోని రాగంపేట, కొత్తూరు గ్రామాల్లోని భూ భారతి రెవెన్యూ సదస్సులు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలుపుతూ రాగంపేట గ్రామంలోని 94 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని, కొత్తూరు గ్రామంలోని 141 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏవో రమేష్, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డి శ్రీనివాస్, ఏఎస్ఓ సుగుణ, ఆర్ఐ స్వామి, ఎంఆర్ఐ గాయత్రిరావు, జూనియర్ అసిస్టెంట్లు సుధాకర్. గోవర్ధన్. మాధవి. రమేష్. శివకోటి. రికార్డ్అసిస్టెంట్ ఐలేష్. రవి. స్వామి. డివిజన్ హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ఎం వెంకన్న పంచాయతీ కార్యదర్శిలు మాలతి, పులి స్రవంతి, కారోబారులు కాసు యాకయ్య, సందీప్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కోరుట్లలో స్వాగతం పలికిన జువ్వాడి నర్సింగరావు





జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో వివేక్ వెంకటస్వామి

కోరుట్ల జూన్ 04 (వృదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి కోరుట్ల పట్టణ సాయిబాబా దేవాలయం వద్ద స్వాగతం పలికి ఆరపేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు అనంతరం ఆరపేట వై కన్వెన్షన్ హాల్ లో జరిగిన మాలలా గర్జనలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి పార్లమెంట్ సభ్యులు క్రీస్తు శేషులు గడ్డం వెంకట స్వామి (ఖాఖా)చిత్రపటానికి పూల మాలాలు వేసి నివాళులర్పించి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మాలల గర్జన కార్యక్రమానికి విచ్చేసిన వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే (ఐజేయు) ధ్యేయం.

## ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు.
## ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్



మెట్ పల్లి జూన్ 04 (వృదయం విలేఖరి) జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే (ఐజేయు) ధ్యేయమని జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ అన్నారు ప్రతినెలా 4వ తేదీన జరిగే సాధారణ సమావేశం బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా సభ్యులందరికీ 15 లక్షల రూపాయల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది ఇట్టి ఇన్సూరెన్స్ లోని ప్రయోజనాలు యాక్సిడెంటల్ డెత్ కి 15 లక్షలు శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు పాక్షిక శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు అత్యవసర వైద్యానికి లక్ష రూపాయలు విద్యా ప్రయోజనానికి లక్ష రూపాయలు వివాహ ప్రయోజనానికి లక్ష రూపాయలు అంత్యక్రియల ఖర్చుకు 5000 రూపాయలు ఏదైనా ఎముకలు విరిగినప్పుడు 25 వేల రూపాయలు కాలిన గాయాలకి 10000 రూపాయలు పాలసీదారుడు కి హాస్పిటల్ లో రూమ్ కోసం రోజుకి 1000 రూపాయలు చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది ఐసీయూలో ఉన్న పేషెంట్ కోసం రూమ్ కి 2000 రూపాయల చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్న స్కీమ్ సభ్యులందరికీ చేయించడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ విజయసాగర్ సభ్యులు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అబిద్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైనవారు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి.

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, జూన్ 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 –గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు 6.10 లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



జన్నారం, జూన్ 4(వుదయం విలేకరి) పలువురు లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.బుధవారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన విచ్చేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.అనంతరం పోన్కల్ పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన జనుము, జీలుగ విత్తనాలను అందజేశారు.వర్షాలను చూసుకొని రైతులు పంటలు వేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఫాక్స్ చైర్మన్ అల్లం రవి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ఇసాక్, సుభాష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెడద సత్తయ్య,మాజీ ఎంపీటీసీ దాముఖ కరుణాకర్,నాయకులు ముత్యం సతీష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాదం రాకేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9 న చలో నిర్మల్ విజయవంతం చేయండి



నిర్మల్, జూన్ 4(వుదయం విలేకరి) ఆదివాసీ నాయక పోడు తెగ సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసేందుకు సోమవారం రోజున చలో నిర్మల్ విజయవంతం చేయాలని నాయక పోడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయక పోడు తెగ కు సిరియల్ నంబర్ కేటాయించాలని. నిర్మల్ జిల్లాలో 55000 జనాభా ఉన్న గుర్తింపు లేకపోవడం పట్ల సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగాలు దూరంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరేందుకే చలో నిర్మల్ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లాలో ప్రధానమైన తెగ నాయక పోడు తెగ అధికారులకు తెలియకపోవడం తాము ఎంత వెనుకబడి ఉన్నామో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అర్థం చేసుకోవాలన్నారు. తమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, జాతర ,సంస్కృతిని సాంప్రదాయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మా కుల దైవమైన భీమన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి, జాతర ఏర్పాటులకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మన ఆదివాసు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసి అభ్యుదయ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా తుడుందెబ్బ కన్వీనర్ సాకి లక్ష్మణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకుర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ లింగన్న, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కస్తూర్ భూమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేడిపల్లి రవి, కొప్పుల చిన్నయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారామే మా లక్ష్యం...

**: బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్, జూన్ 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మల్లంపేటలోని కుమ్మరి రాము గృహ ప్రవేశంలో, శంభీపూర్ ఫంక్షన్ హాల్ లో మల్లంపేట్ నివాసులు రేవతి, పోశెట్టి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, మహేందర్ యాదవ్, నరసింగం భరత్ యాదవ్, బౌరంపేట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగవిరమణ పొందిన హోంగార్డు షేక్ అబ్దుల్ సత్తార్....... అభినందించిన ఎస్పీ నరసింహ



కోదాడ సూర్యాపేట జూన్ 4(వుదయం) కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పని చేస్తున్న అబ్దుల్ సత్తార్ హోంగార్డు విధులు నుండి ఉద్యోగవిరమణ పొందారు. ఈ సందర్భంగా హోంగార్డు ను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి సన్మానించారు. అబ్దుల్ సత్తార్ వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 30 సం.రాలపాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. ఎల్లప్పుడూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...



కోరుట్ల జూన్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేపట్టారు ఇందులో భాగంగా 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ తన వార్డు సభ్యులకు వచ్చిన ప్రొసిడింగ్ పత్రాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**-దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య డిమాండ్**



హైదరాబాద్ జూన్04(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..

జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.

విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.



సన్నాహక కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు.నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్ (జనంసాక్షి),గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం(టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.

## ఘనంగా చల్లా వంశీచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వెల్దండ జూన్ 4 (వు దయం (ప్రతినిధి) ఏఐసీసీ అగ్రనేత, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే డిలిమిటేషన్ కమిటీ చైర్మన్, చల్లా వంశీచంద్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చల్లా వంశీ చందర్ రెడ్డి పేరు తో ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్టీలో జాతీయస్థాయిలో పదవులు చేపట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, కృష్ణ ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షులు పుల్లయ్య తక్కెళ్ళపల్లి శేఖర్, నారాయణ, ముదిగొండ రమేష్, ఎర్ర శీను, అంజయ్య, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల జూన్ 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల మోహన్ రావు పేట గ్రామ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు ధ్యావనపల్లి రాము తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించగా బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

మంచిర్యాల, జూన్04(వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారికి పీడీఎస్యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి...

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య-ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్...**



పర్వతగిరి,జూన్04(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వర్తనపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రివల్యూషన్ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పాఠశాలను వర్ధన్నపేట మండల కేంద్రంలోని నిర్మించాలని అన్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో వర్ధన్నపేట నియోజకవర్గానికి కేటాయించినప్పటికీ ఆ పాఠశాలను హనుమకొండ జిల్లా కు సంబంధించిన మండలాలలో నిర్మించడం వలన వర్ధన్నపేట మండలంలో ఎలాంటి గురుకుల పాఠశాల లేకుండా పోయిందని అన్నారు. ఈ పాఠశాలలు ఎంపికలో భాగంగా హనుమకొండ జిల్లాకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎంపిక రావడం జరిగింది అదేవిధంగా వరంగల్ జిల్లాకు వర్ధన్నపేట నియోజకవర్గం ఎంపిక చేయడం జరిగింది అని కావున వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోనే ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## 33 కోట్లతో వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



చంద్రుగొండ జూన్04(వుదయం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ప్రజలకు భూమి సంబంధిత హక్కులను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది ఇందులో భాగంగా చంద్రుగొండ మండలంలోని సీతాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు రెవెన్యూ అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అధికారులతో కలిసి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు వివరించారు భూభారతి చట్టం ద్వారా భూ నమోదును పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చేయడం రెవెన్యూ రికార్డుల పారదర్శకత భూయజమానుల హక్కుల రక్షణ వంటి ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు అలాగే ప్రజలు ఇప్పటివరకు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఈ సదస్సు ఉపయోగపడునుంది ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు అనంతరం వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన సీతాయిగూడెం గ్రామంలో అతి పురాతనమైన వెంగళరావు ప్రాజెక్ట్ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా నిర్వీర్యమై సిదిలావస్థకు చేరింది రైతులకు జీవనాధారమైన ఈ ప్రాజెక్ట్ నేడు మరల పునర్వైభవాన్ని సంతరించుకోవడానికి దారితీసింది ప్రాజెక్ట్ పునరుద్ధరణను అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించిన కాంగ్రెస్ పార్టీ మరియు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ప్రాజెక్ట్ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు ఈ సందర్భంగా మొత్తం రూ 33 కోట్ల నిధులు కేటాయించి ప్రాజెక్ట్‌లో అలుగు నిర్మాణం మైనర్ వర్కులు మరియు ఇతర మరమ్మతులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

# ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ గా గజభింకర్ వెంకటేష్...

మెట్ పల్లి జూన్ 04 (ఉదయం విలేఖరి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి లీగల్ అడ్వైజర్ గా గజాభింకర్ వెంకటేష్ ను నియమించినట్లు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ లు తెలిపారు ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయోద్దీన్ కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ విజయసాగర్ సభ్యులు ఆదిల్ పాషా ఏసవేణి గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు



# మోడల్ సాధించిన క్రీడాకారునికి సన్మానం...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి జూన్ 04 (ఉదయం విలేఖరి) కోరుట్ల పట్టణ 21వ వార్డుకు చెందిన ఎండీ ఖాజా సుభానోద్దీన్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు బుధవారం శాలువతో సత్కరించారు ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తేక్వాండో పోటీలలో ఎండీ ఖాజా సుభానోద్దీన్ బ్రోంజ్ మెడల్ సాధించారు గత మూడు సంవత్సరాల నుండి పలు మార్లు బంగారు వెండి మేడల్స్ సాధించి కోరుట్ల పేరును నలు దిశల వ్యాపింపజేస్తున్న ఎండీ ఖాజా సుభానోద్దీన్ పట్టుదల కృషి కి 21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రిజ్వాన్ అధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఎండీ ఖాజా సుభానోద్దీన్ ను శాలువాతో సన్మానించి అభినందించారు



# పంట రుణం చెక్కును అందించిన ఎమ్మెల్యే



జన్నారం,జూన్ 4(ఉదయం విలేకరి) జన్నారం మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన రైతు పంబాల నాగ మల్లేష్ కొన్ని నెలల క్రితం అనారోగతో మృతి చెందాడు.కాగా పంబాల నాగ మల్లేష్ ఏడిసిసి బ్యాంకు లో పంట రుణం పొంది చనిపోయాడు.ఈ సందర్భంగా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మృతుని భార్య రాజేశ్వరికి జన్నారంలోని ఏడీసీసీబ్యాంకు ఆవరణలో బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎడీసీసీ బ్యాంక్ మేనేజర్ స్వాతి, ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్, కార్యదర్శి కావటి రాజన్న, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసిహుల్ల,పొనకల్ సింగల్ విండో చైర్మన్ అల్లం రవి, నేతలు మోహన్ రెడ్డి,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాటబోయిన సుభద్ర - రాజు, కుమార్తె చి,, శ్రీవేణిని ఆశీర్వదించిన....

**మాజీ సర్పంచ్ దంపతులు చింతపట్ల మాలతి-సోమేశ్వర్ రావు...**



పర్వతగిరి, జూన్04(ఉదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దంపతులు చింతపట్ల మాలతి-సోమేశ్వర్ రావు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కాటబోయిన సుభద్ర - రాజు, కుమార్తె చి,, శ్రీవేణి కి నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ కు హాజరై ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, చింతపట్ల (పెద్ద) సోమేశ్వర్ రావు , ఎరసాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడి కార్డు, డైరీలను అందజేసిన ఈ.వి. శ్రీనివాస్ రావు



హనుమకొండ, జూన్ 04(ఉదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ ప్రచారానికి, పార్టీ కార్యాచరణను సామాజిక మాధ్యమాల్లో సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పని చేస్తున్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు రాష్ట్ర సోషల్ మీడియా విభాగం, టిజిటిఎస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సతీష్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ , ఐడెంటిటీ కార్డులు, ప్రత్యేక డైరీలను అందచేశారు.ఈ కార్యక్రమం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మార్గదర్శనంలో, వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మొహమ్మద్ నేహాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పిసిసి సభ్యులు బట్టి శ్రీనివాస్, ఈ.వి. శ్రీనివాస్ రావు హాజరై, కోఆర్డినేటర్లకు ఇన్స్యూరెన్స్ పత్రాలు , గుర్తింపు కార్డులు, డైరీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "సోషల్ మీడియా అనేది ఈ కాలంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసే ప్రధాన వేదికగా మారింది. ఈ విభాగంలో పనిచేసే యువతను గుర్తించి, వారికి గుర్తింపు కల్పించడం అవసరం. ఈ కార్డులు ద్వారా వారికి మానవీయ భద్రత కల్పించడంతో పాటు, సమాజంలో గౌరవనీయమైన స్థానం ఏర్పడుతుంది" సోషల్ మీడియా వలంటీర్లలో కొత్త ఉత్సాహాన్ని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు అందించడానికి పార్టీ కట్టుబడి ఉందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి బైరబోయిన రమేష్ యాదవ్, పశ్చిమ సోషల్ మీడియా పలు డివిజన్ ల ఇంచార్జ్ లు బారాబోయిన రమేష్, రోషన్ గైక్వాడ్, సాయికృష్ణ, సురేందర్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ ఇంటర్నెట్ స్తంభాల గణన చేపట్టాలి...

**మెట్ పల్లి డీఈ గంగారాం**



మెట్ పల్లి జూన్ 04 (ఉదయం విలేఖరి) డివిజన్ వ్యాప్తంగా రెండు మున్సిపాలిటీలు మండల కేంద్రాలు మేజర్ గ్రామ పంచాయితీలు అన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలను నెట్వర్క్ విస్తరణకు వాడే కేబుల్ టీవీ ఆపరేటర్లు ఇంటర్నెట్ ప్రొవైడర్లు తప్పనిసరిగా పోల్ టాక్స్ చెల్లించాలని మెట్ పల్లి డీఈ గంగారాం కోరారు బుధవారం మెట్ పల్లి డివిజన్ లోని కేబుల్ టీవీ ఆపరేటర్లు ఇంటర్నెట్ బ్రాడ్ బ్యాండ్ ప్రొవైడర్లు ఆపరేషన్ ఇంజనీర్ల తో సమావేశం నిర్వహించి ప్రతీ స్తంభానికి వివిధ కంపెనీల కేబుల్స్ కట్టి వాడుతున్నందున పట్టణాల్లో స్తంభం ఒక్కంటికి 20 రూపాయలు గ్రామాల్లో 15 రూపాయలు చెల్లించాలని కోరారు విద్యుత్ సిబ్బంది సర్వీసు ప్రొవైడర్లు రీసర్వే నిర్వహించాలని ఆదేశించారు ముఖ్యంగా స్తంభాలకు కేబుల్స్ లాగి కట్టడం వలన సిబ్బంది ఎక్కడానికి వీలు కాక ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణ సుందరీకరణ దెబ్బతింటుందని వీటిని సక్రమంగా ఒక ప్రత్యేక క్లాంప్ బిగించి అందులో నుండి అన్ని వైర్లు లాగాలని నెల రోజుల్లో పనులు జరగాలని మెట్ పల్లి డీఈ గంగారాం సూచించారు ఈ సమావేశంలో ఏడీఈ లు మనోహర్ రఘుపతి ఏఈలు అమరేందర్ రవి అజయ్ సత్యనారాయణ శ్యాం అర్జున్ అశోక్ భూమేశ్వర్ నెట్వర్క్ ప్రొవైడర్లు ప్రవీణ్ మానుకల గంగాధర్ గంగా శ్రీనివాస్ శ్రీధర్ సుభాష్ కాశిరెడ్డి లక్ష్మీనారాయణ

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాచలం, జూన్04(ఉదయం ప్రతినిధి): ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని అన్నారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు.

# " ప్రైవేటు పాఠశాలలు వద్దు - ప్రభుత్వ పాఠశాలలు ముద్దు" టీఎస్ యుటిఎఫ్

ప్రైవేట్ పాఠశాల ఫీజుల భారం తగ్గిద్దాం

మన ఊరి బడిలోనే మన పిల్లలను చదివిద్దాం

ప్రభుత్వ పాఠశాలలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి





తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 4, (ఉదయం ప్రతినిధి) "ప్రైవేటు పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు"అనే నినాదంతో నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల (టీఎస్ యుటిఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాలలో "జీపుజాత" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదును పెంచడం కోసం నిర్వహించిన ప్రచార జాతను ఉద్దేశించి మండల యుటిఎఫ్ అధ్యక్షుడు రాగి రాకేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన ఉచితవిద్య అందుతుందని, సుశిక్షతులైన ఉపాధ్యాయులచే వారికి విద్యాబోధన చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుందని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడించాయని,
ప్రైవేటు విద్యాసంస్థలు ప్రచారార్భాటంతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నాయన్నారు.సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల కారణంగా పాఠశాలల ఎంపిక స్టేటస్ సింబల్గా మారిందని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఊరి బడిని గాలికి వదిలేసి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, విద్యార్థి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, యూకేజీ తరగతులను ప్రారంభించకుండా ప్రభుత్వాలు తాచ్చారం చేస్తున్నాయన్నారు.
ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లి వేలాది పాఠశాలలు మూతపడ్డాయి. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి తీవ్ర నష్టం. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు,ఆట స్థలాలు, కృత్రిమ మేద ద్వారా విద్యా బోధన,డిజిటల్ తరగతి గదులు,లైబ్రరీ, లేబరేటరీలతో పాటు,ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పించేలా చూడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల
ప్రధాన కార్యదర్శి కడేరు రవికుమార్ ,కోశాధికారి చినేని కిషోర్ ,పుణ్యమూర్తి జయసాగర్, చిత్తలూరి సత్యనారాయణ, మహ్మద్ రఫీ , అల్లం శంకర్ , నల్ల చక్రపాణి వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'బడిబాట

**బడి ఈడు పిల్లలను బడిలో చేర్చడమే లక్ష్యం**

**ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం**

**జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 560, ప్రాథమికోన్నత పాఠశాలలు 125, ఉన్నత పాఠశాలలు 131, ఎయిడెడ్ పాఠశాలలు 14**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా, ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలు,**

**డీఈఓ రమేష్ కుమార్**





నాగర్ కర్నూల్ జూన్ 04 (ఉదయం ప్రతినిధి) బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయని అందుకని గుణంగా జిల్లాలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయడం పూర్తి అయిందని తెలిపారు. మండల స్థాయి, నేడు జూన్ 5న పాఠశాల స్థాయి సన్నద్ధ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాల స్థాయిలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పిస్తారు. 7న ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలి. 7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం, అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలి. గ్రామ విద్యా రిజిస్టర్‌లో ఈ సందర్భంగా మార్పులు చేయాలి. 5వ, 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు చేయించాలి. గత సంవత్సరంలో తక్కువ నమోదు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఈ విద్యాసంవత్సరంలో నమోదు పెంచడానికి కృషి చేయాలి. బాల కార్మికులను గుర్తించి, వారిని చదువుకునేలా చేయాలి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు సిద్దంగా ఉంచుకోవాలి. 11న తరగతి గదులను శుభ్రం చేయడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. 12న పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశం కావాలి. మంచి ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులతో ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలి.తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, అదే రోజు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం లను అందించాలి 13న విద్యార్థులందరినీ బడికి రప్పించడం, సామూహిక విద్యాభ్యాసం నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి.16న ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఈ పి దినోత్సవం నిర్వహించాలి17న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించలి.18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి.19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు.నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్ని సకల సౌకర్యాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని డీఈవో తెలిపారు. విద్యార్థికి ఉచిత విద్యతోపాటు వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం బడుల్ని తీర్చిదిద్దింది. విద్యార్థికి ఏకరూప దుస్తులు, 2 జతల యూనిఫాం, ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను పాఠశాలలు తెరిచిన మొదటిరోజునే అందజేసేలా ఏర్పాట్లు చేశామని డిఈవో తెలిపారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.
ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ విద్య ,క్రీడాలతో పాటు అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# గతంలో చెరువు కట్ట నిర్మాణం నిమిత్తం నాలుగురి ప్రాణాలు బలి







పెద్దపల్లి జిల్లా: జూన్, 4, (ఉదయం) ప్రతినిధి: ఓదెల మండలం, కొలనూరు గ్రామంలోని ఊర చెరువులో 2019లో చెరువు కట్ట నిర్మాణానికి తీసిన పూడికనలో వేసవికాలంలో , సాతూరి రాజయ్యతో పాటు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఈతకు వెళ్లి మునిగి ఊర చెరువులో చనిపోయారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.అదే గ్రామంలోని అప్ప మాయ చెరువులో, కలెక్టర్ అనుమతితో జెసిబిలతో వందలాది లారీలు మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మట్టి పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ ప్రాంతంలోని ఇటుక యాజమాన్యానికి తీసుకెళ్తున్నట్టు చెబుతున్నారు.
"ఇలాంటి ఘటనలకు బాధ్యులు ఎవరు? అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల నిర్లక్ష్యంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యత వహించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



# బిజినెస్






## జీఎస్టీ జరిమానా కట్టాల్సిందే

తనపై విధించిన రూ.273.50 కోట్ల జీఎస్టీ జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమి నల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమా నాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించ లేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జీఎస్టీ జరిమానా ప్రొసీడింగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది.పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్‌కు హరిద్వార్ (ఉత్తరాఖండ్), సోనీపట్ (హర్యానా), అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర)లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థల లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు జరిపారు. వస్తువులను సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై పన్ను ఇన్వాయిస్‌లు చూపిందంటూ దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘజియాబాద్‌కు చెందిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీజీఐ) గత సంవత్సరం ఏప్రిల్ 19న పతంజలి ఆయుర్వేద్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 (1) కింద రూ.273.51 కోట్ల జరిమానాను అందులో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 10న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పన్ను డిమాండ్లను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ జరిమానా ప్రొసీడింగ్స్‌ను కొనసాగించాలని ఆదాయపన్ను శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో పతంజలి సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం పతంజలి పిటిషన్‌ను కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

## ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్..

ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల విషయానికి వస్తే ఐఫోన్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి. ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ల కంటే ఐఫోన్‌లు ఖరీదైనవి. నేడు ఎక్కువ మంది ఐఫోన్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు మీరు కూడా ఐఫోన్ కొనాలనుకుంటే మీకో శుభవార్త ఉంది. భారీ తగ్గింపుతో ఐఫోన్‌ను కొనుగోలు చేసే అవకాశం మీకు ఉంది. ఆకర్షణీయమైన తగ్గింపు ధరతో మీరు ఐఫోన్ 15ని కొనుగోలు చేయవచ్చు. ఐఫోన్ 15 ధర మళ్ళీ భారీగా తగ్గింది. ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ కోట్లాది మంది కస్టమర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. మీరు ఇప్పుడు ఐఫోన్ 15 కొనుగోలు చేస్తే, మీరు వేల రూపాయలు ఆదా చేయగలుగుతారు. ఐఫోన్ 15 ను ఆపిల్ 2023లో ప్రారంభించింది. దీనిలో మీరు ఫోటోగ్రఫీకి మెరుగైన కెమెరా, అధిక పనితీరు గల చిప్‌సెట్‌ను పొందుతారు. ఐఫోన్ 15 256 GB స్టోరేజ్ మోడల్ ప్రస్తుతం అమెజాన్‌లో రూ.79,900 కు జాబితా చేయబడింది. అమెజాన్ తన కస్టమర్లకు ఈ స్మార్ట్‌ఫోన్‌పై 13 శాతం తగ్గింపును అందిస్తోంది. ఈ ఫ్లాట్ డిస్కౌంట్ ఆఫర్ తర్వాత మీరు దీన్ని కేవలం రూ.69,200కు కొనుగోలు చేయవచ్చు. ఈ ఆఫర్‌తో మీరు రూ.10,000 కంటే ఎక్కువ ఆదా



చేసుకోవచ్చు. మీరు బ్యాంక్ ఆఫర్‌లను సద్వినియోగం చేసుకుంటే, మీరు దీన్ని ఇంకా తక్కువ ధరకు కొనుగోలు చేయగలుగుతారు. ఐఫోన్ 15 కొనుగోలుపై అమెజాన్ గొప్ప ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది. మీ దగ్గర పాత స్మార్ట్‌ఫోన్ ఉంటే, మీరు దానిని రూ.62,700 వరకు మార్పిడి చేసుకోవచ్చు. అయితే, మీరు పొందే ఎక్స్ఛేంజ్ విలువ మీ పాత ఫోన్ పని చేసే స్థితిపై ఆధారపడి ఉంటుందని మీరు గుర్తుంచుకోవాలి. ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మీరు దానిని రూ.25,000 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణలు..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిందనే వార్తలు గుప్పుమంటున్నా.. వేళ ఓ బిల్లు విషయమై ట్రంప్‌పై మస్క్ విమర్శలు గుప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇద్దరు మిత్రులు కూడా బద్ధ శత్రువులుగా మారిపోతున్నారు. అధ్యక్షుడు ట్రంప్‌పై ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ది ఒన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారుతుందన్న మస్క్.. అమెరికా దివాళా తీయడం ఖాయడం పేర్కొన్నారు. 'ట్రంప్ బిగ్, బ్యూటిఫుల్ బిల్'పై మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం తొలిసారి కాదు. గతంలో ఇదే బిల్లును విమర్శించారు మస్క్. ఈ బిల్లు ఇప్పటికే భారీగా ఉన్న లోటు బడ్జెట్ 2.5 ట్రిలియన్‌కు పెంచుతుందని.. అమెరికన్ కాంగ్రెస్



దేశాన్ని దివాళా తీసే దిశాగా ప్రయత్నాలు తీసుకుంటుందని

ఎలాన్ మస్క్ ఆరోపించారు. అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న వరుస నిర్ణయాలను విభేదించిన ఎలాన్ మస్క్‌కు డోజ్ నుంచి బయటకు వచ్చారు. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని విభేదించడమే కాకుండా అధ్యక్షుడిపైనా విమర్శలు గుప్పించారు ఎలాన్ మస్క్. అయితే, వైట్ హౌస్ మాత్రం దీనిపై పెద్దగా స్పందించలేదు. ఈ బిల్లుపై మస్క్ నిర్ణయం ఏంటో ట్రంప్‌కు తెలిసినా అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చలేదన్నారు వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలైన్ లెవిట్. ఇది ఒక బిగ్ బ్యూటిఫుల్ బిల్ ఆయన దానిని కాపాడుతున్నారని చెప్పారు. ఈ బిల్లు పేరు వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్. ఇది ట్రంప్ 2017 పన్ను కోతలను మరింత ముందుకు తెస్తుంది. దీనితో పాటు ఇది సైన్యం, సరిహద్దు భద్రతపై ఖర్చును పెంచుతుంది. ప్రతిగా ఆరోగ్య సేవలు, ఆహార మద్దతు, పేదలకు అందించే ఇతర పథకాలను తగ్గిస్తున్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం, ఈ బిల్లు రాబోయే 10 సంవత్సరాలలో అమెరికా అప్పును దాదాపు $3.8 ట్రిలియన్లు పెంచుతుంది.

## చిన్న చేపలను కాదు.. తిమింగలాలను పట్టుకోండి:

తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు. దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్న నిర్మలా సీతారామన్.., స్మగ్లింగ్ సిండికేట్‌ల సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని DRI అధికారులను కోరారు. తక్కువ స్థాయి స్మగ్లింగ్ కార్యకర్తలను పట్టుకోవడంతో సంతృప్తి చెందడానికి బదులుగా, నేరానికి మూలకారణాన్ని కనుగొని కేసును ముగింపునకు తీసుకురావాలని నిర్మలా సీతారామన్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు చెప్పారు. ఇక్కడ, అక్కడ కేసులను గుర్తించడం మాత్రమే కాదు, మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యం కావాలి. నేను ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మీరు చిన్న చేపలను పట్టుకోవడంలో అర్థం లేదు. మన ఫిషింగ్ లైన్ పట్టలేని పెద్ద తిమింగలాలు ఉన్నాయి" అని డిఆర్ఐ కొత్త ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అన్నారు. మనం మొత్తం స్మగ్లింగ్ గొలుసును ఒక విలువ గొలుసులాగా ట్రాక్ చేసి చర్య తీసుకోవాలి. ఇది అంత సులభం కాదు, కానీ మనం అంత లోతుగా వెళ్లాలి. కొన్ని స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించి ఆపడంలో మేము చాలా తెలివిగా వ్యవహరించాము. కానీ ఆ కేసులను



సరిగ్గా అనుసరించడానికి మేము ఇబ్బంది పడుతున్నాము."

తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించార
"స్మగ్లింగ్ బయటపడినప్పుడు దాన్ని ఆపడం, దానిపై తగిన చర్య తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది భయంతో చట్టాన్ని పాటించడం కం చట్టాన్ని గౌరవించి దానిని అనుసరించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుం అని నిర్మలా సీతారామన్ DRI అధికారులతో అన్నారు. ఒక చి కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు పెద్ద కేసుగా దృష్టిలో ఉంచుకోండి. ఒ సంస్థ, ఒక వ్యక్తి, వారి ప్రవర్తన విధానాల గురించి అందుబాటులో ఉ అన్ని సమాచారాన్ని ఉపయోగించి దర్యాప్తు చేయండని అన్నారు.

## 81 000 దిగువకు సెన్సెక్స్

### మూడో రోజూ నష్టాల బాటలోనే..




విదేశీ నిధుల తరలింపు, పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ అస్థిరతల నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్ వరుసగా మూడో రోజు కూడా నష్టాలతో ముగిసింది. ఎనర్జీ, ఫైనాన్స్, ఐటీ షేర్లలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకారానికి పాల్పడ్డారు. మంగళవారం రోజంతా ఆటుపోట్లతో సాగిన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ మరో 636.24 పాయింట్లు నష్టపోయి 80,737.51 వద్ద స్థిరపడగా నిఫ్టీ 174.10 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 798.66 పాయింట్ల మేరకు దిగజారి కనిష్ఠ స్థాయి 80,575.09ని తాకింది. బీఎసఈ మిడ్‌క్యాప్ సూచీ 0.52్న, స్మాల్‌క్యాప్ సూచీ 0.07్న నష్టపోయాయి. కమోడిటీస్, రియల్టీ మినహా విభాగాల వారీ సూచీలన్నీ నష్టాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ షేర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా మినహా మిగతా 29 షేర్లు నష్టాల్లోనే ముగిశాయి. నష్టాల్లో అదానీ షేర్లు: అదానీ గ్రూప్‌పై మరోసారి ఆరోపణలు చెలరేగిన నేపథ్యంలో ఆ గ్రూప్ షేర్లు నష్టాల బాట పట్టాయి. అదానీ పోర్ట్స్ 2.42్న, ఎన్‌డీటీవీ 2.25్న, అదానీ ఎనర్జీ 2.18్న, అదానీ పవర్ 2.02్న నష్టపోయాయి. నష్టాలతో ముగిసిన ఇతర షేర్లలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.89్న), అదానీ టోటల్ గ్యాస్ (1.62్న), అదానీ గ్రీన్ (.158్న), సంఘీ ఇండస్ట్రీస్ (1.16్న), అంబుజా సిమెంట్ (.088్న), ఏసీసీ (0.22్న), ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ (0.06్న) ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సహా 6 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలు జారీ చేయడానికి సెబీ అనుమతి ఇచ్చింది. ఈ అనుమతి పొందిన ఇతర కంపెనీల్లో విక్రమ్ సోలార్, డోర్ఫ్–కెటాల్ కెమికల్స్, ఏ–వన్ స్టీల్స్ ఇండియా, శాంతి గోల్డ్ ఇంటర్నేషనల్, శ్రీజి షిప్పింగ్ గ్లోబల్ ఉన్నాయి. ఈ ఆరు కంపెనీలు కలిసి రూ.20,000 కోట్లు సమీకరించనున్నాయి.

## భారత్‌లో పన్నుల భారం ఎక్కువ ఎయిర్‌పోర్టు చార్జీలూ ఎక్కువే




భారత విమానయాన రంగం పై ప్రభుత్వం వి?ధిస్తున్న పన్నులపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) ఆందోళన వ్యక్తం చేసింది. పన్నుల నిర్వచనంలోనూ స్పష్టత లేకుండా పోతోందని ఐఏటీఏ వార్షిక సదస్సుకు హాజరైన ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ తెలిపారు. ఈ విషయంలో స్పష్టత ఏర్పడితే తప్ప భారత్‌లో విమానయాన రంగం తన శక్తికి తగ్గట్టు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం లేదని స్పష్టం చేశారు. భారత విమానాశ్రయాల్లో వసూలు చేస్తున్న చార్జీలపైనా వాల్ష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో మరే దేశంలోనూ భారత ఎయిర్‌పోర్టుల్లో ఉన్నన్ని చార్జీలు లేవన్నారు. ఈ చార్జీలు విమానయాన సంస్థలకు భారం కాని స్థాయిలో ఉండాలన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా భారత్‌లో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. ఈ విషయంలో భారత్ త్వరలోనే చైనాను మించిపోతుందని వాల్ష్ స్పష్టం చేశారు. విమానయానానికి సంబంధించి భారత్ అద్భుత అవకాశాల గని అని బ్రిటన్ కేంద్రంగా పనిచేసే వర్జిన్ అట్లాంటిక్ విమానయాన సంస్థ తెలిపింది. భారత–బ్రిటన్ ఎఫ్‌టీఏ నేపథ్యంలో సరుకు రవాణ కోసం భారత్‌కు మరిన్ని విమాన సర్వీసు ప్రారంభించబోతున్నట్టు ఆ సంస్థ సీఈఓ షాయ్ వీస్ చెప్పారు. అమెరికా తర్వాత ప్రస్తుతం భారత్ తమకు అతిపెద్ద మార్కెట్ అన్నారు. భారత్ నుంచి ప్రస్తుతం ఏటా తమ విమానాల ద్వారా 10 లక్షల మంది ప్రయాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తన సాంకేతిక వ్యవస్థలను ఏఐ ఆధారిత సొల్యూషన్స్‌తో ఆధునీకరించేందుకు వర్జిన్ అట్లాంటిక్ సంస్థ టీసీఎసతో ఐఏటీఏ సదస్సు సందర్భంగా ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్య ఒప్పందం ఏడేళ్ల పాటు అమల్లో ఉంటుంది.

# జాతీయం – అంతర్జాతీయం

## ఆపరేషన్ సిందూర్..

### ప్రధాని మోడీపై రాహుల్ గాంధీన సంచలన కామెంట్స్

భోపాల్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశం మేరకే మోడీ సరెండరయ్యారని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ.. స్వల్ప ఒత్తిడి కూడా వారిని భయభ్రాంతులకు గురిచేసి పారిపోయేలా చేస్తుందని బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్‌ను ఎద్దేవా చేశారు. "బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ నాయకులపై



కొంచెం ఒత్తిడి తెచ్చినా, వారు భయపడి పారిపోతారు. డొనాల్డ్ ట్రంప్ అక్కడి నుండి ఫోన్ చేసి.. నరేందర్.. లొంగిపోండి అని అన్నారు. ఇక్కడ, నరేంద్ర మోడీ 'ఎస్ సార్' అని యుద్ధం విరమించుకున్నారు" అని రాహుల్ అన్నారు. 1971 సంక్షోభ సమయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీని గుర్తు చేస్తూ.. యుఎస్ సెవెంత్ ఫ్లీట్ ముందుకు సాగినప్పుడు.. ఆమె 'నేను చేయవలసినది నేను చేస్తాను' అని అన్నారని రాహుల్ పేర్కొన్నారు. "ఇది బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల లక్షణం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వారికి లొంగిపోయే లేఖలు రాసే అలవాటు ఉంది. కాంగ్రెస్ పార్టీ లొంగిపోదు. గాంధీజీ, నెహ్రూజీ, సర్దార్ పటేల్జీ – వీరు లొంగిపోయే వ్యక్తులు కాదు, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తులు" అని రాహుల్ గాంధీ అన్నారు.


## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలంటూ మహిళల నిరసన



వక్ఫ్ భూములను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టాలన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు, జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా విమర్శించింది. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డు, జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన కర్నూలు మెరీడియన్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మహిళలు మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అక్కడ గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర కమిటీ సభ్యులు జలీసా సుల్తానా యాసీన్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల, డాక్టర్ కుద్దుసా, జమాతే ఇస్లామియా ఎ హింద్ జిల్లా సభ్యులు నాశిర ఖానం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇష్టానుసారంగా చట్టాలను చేస్తూ ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తోందన్నారు. అందులో భాగంగానే వక్ఫ్ సవరణ చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లిముల మత, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, గుర్తింపును బలహీన పరిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మైనార్టీల మతపరమైన హక్కులకు ముప్పు కలిగిస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నల్ల చట్టం రద్దయ్యే వరకు ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, జిల్లా నాయకులు, మహిళలు పెద్ద సం.ఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక సమావేశానికి కేంద్రం 'నో' ?

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌కు నరేంద్ర మోడీ ప్రభుత్వం సుతరామూ అంగీకరించడం లేదు. అసలు ప్రభుత్వానికి ఆ ఆలోచనే లేదని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులైలో జరగాల్సి ఉన్నందున ఇప్పటికిప్పుడు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం సమర్ధనీయం కాదని ఆ వర్గాలు స్పష్టం చేశాయి. ఆపరేషన్ సిందూర్‌పై వర్షాకాల సమావేశాలలో చర్చించాలన్న డిమాండ్‌ను పరిశీలించే అవకాశాలు కూడా తక్కువగానే కన్పిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలోనే ప్రతిపక్షాలకు వాస్తవాలన్నింటినీ వివరించామని ప్రభుత్వం గతంలోనే చెప్పింది. పాక్‌పై అకస్మాత్తుగా యుద్ధం జరపడం వెనుక ప్రభుత్వం అవలంబించిన సైనిక, విదేశాంగ విధాన వ్యూహాలను గురించి చర్చించేందుకు పార్లమెంటును వెంటనే సమావేశపరచాలని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. గత నెల 10న కాల్పుల విరమణ జరిగిన తర్వాత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోడీకి లేఖ రాస్తూ ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అయితే సైనిక చర్యకు విరామం ఇవ్వడం జరిగిందని బీజేపీ గుర్తు చేసింది. అనవసరమైన, అవాంఛనీయమైన ప్రశ్నలు లేవనెత్తవద్దని ప్రతిపక్షాలను కోరింది. కాగా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తేనెతుట్టెను మరోసారి కదిల్చాయి. పాక్‌తో జరిగిన యుద్ధంలో కొన్ని జెట్ విమానాలను కోల్పోయామని ఆయన అంగీకరించారు. అయితే ఎన్ని జెట్లు నేలకూలాయన్నది ముఖ్యం కాదని, అలా ఎందుకు జరిగిందనేదే ముఖ్యమని ఆయన చెప్పారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తేనే అది సాధ్యపడుతుందని తెలిపారు. ఎమర్జెన్సీకి యాభై సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కూడా కాంగ్రెస్ కోరుతోంది. అయితే అలాంటి ఆలోచన ఏదీ లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.



## యుద్ధ నష్టాలు, ఎదురుదెబ్బలు సైన్యంపై ప్రభావం చూపవు



పుణే: యుద్ధ నష్టాలు, ఎదురుదెబ్బలు సైన్యంపై ప్రభావం చూపవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ మంగళవారం పేర్కొన్నారు. పాకిస్తాన్ భారత్‌ను రక్తసిక్తం చేసే విధా నాన్ని అనుసరిస్తోందని, అయితే భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించడం ద్వారా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కొత్త రెడ్‌లైన్ గీసిం దని తెలిపారు. సావిత్రిబాయి పులే విశ్వ విద్యాలయంలో ఒక కార్య క్రమంలో సిడిఎస్ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభ దశలో భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందని గతంలో తాను చెప్పిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలను ప్రస్తావించారు. 'మన వైపు జరిగిన నష్టాల గురించి మాత్రమే చెప్పానని' తెలిపారు. నష్టాలు ముఖ్యమైనవి కావని, ఫలితాలు మాత్రమే ముఖ్యమైనవి అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం ఆపాలి, భారత్‌ను ఉగ్రవాదానికి బందీగా ఉంచకూడదనేదే ఆపరేషన్ సిందూర్ వెనుక ఉన్న ఆలోచనని చెప్పారు. కాల్పుల విరమణ గురించి మాట్లాడుతూ.. 48 గంటల పాటు ఎదురుకాల్పులు చేయాలని పాకిస్తాన్ ప్రణాళిక వేసిందని, కానీ అది ఎనిమిది గంటల్లోనే ఆగిపోయిందని చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ కొనసాగితే తీవ్రంగా నష్టపోతామని గ్రహించే చర్చలకు పాక్ దిగి వచ్చిందని చెప్పారు. ఉద్రిక్తతలను తగ్గించాలని పాకిస్తాన్ నుంచి వచ్చిన అభ్యర్థనను భారత్ అంగీకరించిందని తెలిపారు.

## దేశంలో 4026కు చేరుకున్న కరోనా కేసులు

దేశంలో కొవిడ్19 కేసులు చాప కింద నీరులా మెలిగా వ్యాపిస్తోంది. ఇప్పటికే 4000 మార్కును దాటేసింది. అత్యధిక కేసులు కేరళలో నమోదు కాగా, దాని తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ ఉన్నాయంటూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటాను మంగళవారం విడుదలచేసింది. గత 24 గంటల్లో ఐదు తాజా కొవిడ్ మరణాలు సంభవించగా, క్రియాశీలక కేసుల సంఖ్య 4026కు చేరుకుందని సమాచారం. దేశంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 37 కొవిడ్ మరణాలు సంభవించాయి. ఇక మే 22 నాటికి 257 కొవిడ్ రోగులు ఉండగా, మే 31 నాటికి 3395కి, ప్రస్తుతం 4026కు కేసులు పెరిగాయి. గత 24 గంటల్లో చనిపోయిన ఐదుగురిలో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కరి చొప్పున, మహారాష్ట్రలో ఇద్దరు ఉన్నారు. వ్యాధి సంక్రమణ తీవ్రతను గమనిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమ, దక్షిణ ప్రాంతాలలో నమూనాల జన్యు శ్రేణిని పరిశీలించినప్పుడు, ప్రస్తుత కేసుల పెరుగుదలకు దారితీసిన వైవిధ్యాలు అంతగా తీవ్రమైనవి కావని, అవి ఓమిక్రాన్ ఉపవైవిధ్యాలు(సబ్ వేరియంట్స్)కు చెందనవి మాత్రమేనని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ సోమవారం తెలిపారు. మేము కనుగొన్న నాలుగు రకాలు ఓమిక్రాన్ ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జి, జెన్.1, ఎన్‌బి 1.8.1 ఉపరకాలు(సబ్ వేరియంట్స్). మొదటి మూడు రకాల కేసులు పెద్ద సంఖ్యలో కనుగొనట్టు ఆయన వివరించారు. 'జాగురుకతతో ఉండండి, అంతేకాని ఆందోళన చెందాల్సిన పనిలేదు' అని డాక్టర్ బెహ్ల్ అన్నారు.

## జీ7 నుంచి భారత్‌కు అందని ఆహ్వానం




కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేండ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోడీ దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్–పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోడీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోడీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోడీ పాల్గొనకపోవడం ఆరేండ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేండ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

## గాజాలో 27 మందిని కాల్చి చంపేసిన ఇజ్రాయెల్ దళాలు

మానవతా సహాయక పంపిణీ కేంద్రంకు వెళుతున్న జనులపై మంగళవారం ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపి కనీసం 27 మందిని పొట్టనబెట్టుకుంది. మూడు రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది మూడోది. ఇదిలావుండగా నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో తమ దళాలను సమీపించిన, హెచ్చరిక కాల్పులను కూడా లెక్కచేయని 'కొంత మంది అనుమానితులను' లక్షంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజా దక్షిణ ప్రాంతంలోని సహాయ కేంద్రం వద్ద మానవతా సహాయ పంపిణీ కార్యక్రమం జరుగుతున్నప్పుడు ఈ కాల్పులు జరిగాయి. రఫాలోని గాజా హ్యుమానిటేరియన్ ఫౌండేషన్(జిహెచ్‌ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్ర సమీపంలో ఈ దాడులు జరిగాయి. కాగా ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు ఇలా దాడులు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం ఉదయం జరిపిన కాల్పుల్లో కనీసం 27 మంది చనిపోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ రికార్డుల శాఖకు చెందిన జహెర్ అల్‌వహీది తెలిపారు. రఫాలోని ఫీల్డ్ హాస్పిటల్‌లో ఇప్పటి వరకు 184 మంది గాయాలతో చేరారని, వారిలో 19 మంది ఆసుపత్రికి వచ్చేలోగా గాయాలతో చనిపోయారని, మరో ఎనిమిది మంది ఆసుపత్రికి వచ్చాక గాయాలతో చనిపోయారని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీ ప్రతినిధి హిషాం మ్హాన్నా తెలిపారు. ఇక చనిపోయిన 27 మంది భౌతిక కాయాలని ఖాన్ యూనిస్‌లోని నాసర్ హాస్పిటల్‌కు తరలించారు. సహాయ పంపిణీ కేంద్రం వద్ద తమకు ఎలాంటి పంపిణీ జరగలేదని, అయితే ఏమీ పొందకుండానే తిరిగి వస్తుండగా ఇజ్రాయెల్ దళాలు తమపై నలువైపులా నుంచి కాల్పుల జరిపిందని రషా అల్‌నహల్ అనే ప్రత్యక్షసాక్షి తెలిపింది. ఇదిలావుండగా మరింత మంది ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడానికి హమాస్ ఒప్పుకోకపోవడంతో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంను మార్చిలో ఇజ్రాయెల్ తృణీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 54వేల పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు.

## దక్షిణ కొరియా నూతన అధ్యక్షుడిగా లీ జే ?



కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు లక్షలాదిమంది దక్షిణ కొరియన్లు మంగళవారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.4శాతం మేరకు ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. 70శాతానికి పైగా ఓట్ల లెక్కింపు పూర్తయితే విజేత ఎవరో తేలిపోతుందని భావిస్తున్నారు. కాగా, బుధవారమే కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయాల్సి వుంది. దేశంలో సైనిక పాలన విధించినందురకు అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అధికారం నుండి తొలగించడంతో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి వచ్చింది. యూన్‌కు ప్రత్యర్థి అయిన లీ జే మియంగ్ ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తారని ఎన్నికల ముందు సర్వేలు పేర్కొంటున్నాయి. లీ జే మియంగ్‌కు 50శాతానికి పైగా ఓట్లు సాధిస్తారని ఎగ్జిట్ పోల్స్ పేర్కొంటున్నాయి. అదే సమయంలో పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీకి 39శాతం మేరకు ఓట్లు లభిస్తాయని అంచనాలు వున్నాయి. యూన్ మార్షల్ లా ఓటమి నేపథ్యంలో కన్జర్వేటివ్‌లపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండడంతో ఉదారవాది అయిన లీ గెలుపు తధ్యంగా కనిపిస్తోంది. కాగా కన్జర్వేటివ్‌ల ప్రధాన అభ్యర్థి కిమ్ మూన్ సూకి చెందిన పీపుల్ పవర్ పార్టీలో ముఠా ఘర్షణలు నెలకొనడం కూడా మైనస్ పాయింట్‌గా మారింది. గత ఆరు మాసాలుగా దేశంలో యూన్‌కు వ్యతిరేకంగా, అనుకూలంగా పెద్ద సంఖ్యలో ర్యాలీలు కొనసాగుతునే వున్నాయి. యూన్ అభిశంసన, అసమ్మతి కారణంగా నాయకత్వ స్థానంలో శూన్యం నెలకొనడంతో ఉన్నత స్థాయిలో దౌత్య కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాబోయే కొత్త అధ్యక్షుడిపై రాజకీయ భారం పడనుంది. మందగించిన ఆర్థిక వ్యవస్థతో పాటూ పలు సవాళ్ళను ఎదుర్కొనాల్సి వుంది.

## సమీప భవిష్యత్తులోనే వాణిజ్య ఒప్పందం

భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇంకా ఎంతో సమయం పట్టదని అమెరికా వాణిజ్య మంత్రి హెూవర్డ్ లుట్నిక్ తెలిపారు. రెండు దేశాలకు అనుకూలమైన స్థలాన్ని కనుగొన్నామని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా కొద్ది రోజుల క్రితం ఇలాంటి ప్రకటనే చేశారు. భారత్‌తో సమీప భవిష్యత్తులోనే ఒప్పందం కుదురుతుందని ట్రంప్ చెప్పారు. వాషింగ్టన్ డీసీలో సోమవారం జరిగిన భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక ఎనిమిదో ఎడిషన్‌లో లుట్నిక్ ప్రసంగిస్తూ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఆస్ట్రేలియా, భారత్, జపాన్, అమెరికా దేశాలతో కూడిన క్వాడ్ గ్రూపు నుంచి హాజరైన వ్యాపారవేత్తలను సదస్సులో సన్మానించారు. వాణిజ్య ఒప్పందంపై ఆశాభావంతో ఉన్నారా అని ప్రశ్నిం చగా చాలా ఆశాభావంతో ఉన్నామని లుట్నిక్ బదులిచ్చారు. సదస్సు అనంతరం ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ వీడియో ప్రకటనను పోస్ట్ చేస్తూ 'రెండు దేశాల మధ్య గొప్ప సంబంధాలున్నాయి. ఉభయు లకూ ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం త్వరలోనే జరుగుతుందని నేను ఆశాభావంతో ఉన్నాను' అని తెలిపారు. భారత వాణిజ్య మంత్రి పీయుశ్ గోయల్ గత వారం అమెరికాలో పర్యటించి ద్వైపాక్షిక ఒప్పందంపై లుట్నిక్‌తో చర్చించారు. ప్రతీకార సుంకాలు ప్రారంభమవ డానికి ట్రంప్ ఇచ్చిన 90 రోజుల గడువు లోగానే చర్చలు ముగించాలని భారత్ కోరుకుంటోంది. వచ్చే నెల 9న అమెరికా వాణిజ్య భాగస్వాము లపై ప్రతీకార సుంకాల అమలు ప్రారంభం కావాల్సి ఉంది.

## దారుణం..మేనల్లుడిని ముక్కలుగా చేసి



ఓ మహిళ తన మేనల్లుడిని చంపి ముక్కలుగా చేసి.. సిమెంటుతో పూడ్చిన దారుణ ఘటన పశ్చిమబెంగాల్‌లోని దినాజ్‌పుర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మాల్డా జిల్లాకు చెందిన సద్దా నదాబ్ ఒప్పంద కూలీగా పనిచేస్తున్నాడు. అతడు గత నెల 18 నుంచి కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసకు అత్త అయిన మౌమితా హసన్‌తో అతడికి సన్నిహిత సంబంధం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. దీంతో ఆమెను పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా అసలు విషయం బయటపెట్టింది. నదాబ్ తన ఫొటోలను బయటపెడతానని పదేపదే బెదిరించడంతో చంపేశానని మౌమిత అంగీకరించింది. మృతదేహాన్ని మూడు ముక్కలుగా చేసి, తన తండ్రి ఇంట్లో సిమెంటుతో పూడ్చినట్లు వెల్లడించింది. పోలీసులు ఆ ఇంట్లోకి వెళ్లి తవ్వగా మృతదేహం ముక్కలు బయటపడ్డాయి.


# చక్కని ఆరోగ్యం

## రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా..?

సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను



ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది.




## థైరాయిడ్ రోగులు

### తప్పక తీసుకోవల్సిన ఆహారాలు

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది.

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు. చేపలలో ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి.

## ఉదయాన్నే ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉ



న్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

## ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేస్తే

### ఆరోగ్యంగా ఉన్నట్టు?



రోజుకు ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేస్తే ఆరోగ్యంగా ఉన్నారనేది అనేక అంశాలపై ఆధారపడుతుంది. ఇది వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంది. అయితే, సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేయడం సహజం అని నిపుణులు చెబుతున్నారు.? సాధారణంగా, ఒక వ్యక్తి 24 గంటల్లో 6 నుండి 7 సార్లు మూత్ర విసర్జన చేయడం సగటు. అయితే, రోజుకు 4 నుండి 10 సార్లు టాయిలెట్‌కు వెళ్లడం కూడా సాధారణంగానే పరిగణిస్తారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉండి, దానివల్ల రోజువారీ జీవితానికి ఆటంకం లేకపోతే ఇది సహజమే. ఈ సంఖ్యను ప్రభావితం చేసే అంశాలు చాలా ఉంటాయి. మీరు ఎంత నీరు, ద్రవ పదార్థాలు తాగుతారు అనేదానిపై ఇది ఎక్కువగా ఆధారపడుతుంది. ఎక్కువ ద్రవాలు తాగితే, మూత్ర విసర్జన సంఖ్య పెరుగుతుంది. టీ, కాఫీ, శీతల పానీయాలు, ఆల్కహాల్ వంటివి మూత్ర విసర్జనను పెంచుతాయి. కొన్ని ఆహార పదార్థాలు కూడా మూత్ర విసర్జనను ప్రభావితం చేయవచ్చు. ఎక్కువ శారీరక శ్రమ చేసేవారు, చెమట పట్టే వారు తక్కువ సార్లు మూత్ర విసర్జన చేయవచ్చు. వయస్సు పెరిగే కొద్దీ మూత్రాశయం సామర్థ్యం కొంత తగ్గుతుంది. దీనివల్ల తరచుగా టాయిలెట్‌కు వెళ్లాల్సి రావచ్చు. రాత్రిపూట ఒకసారి లేదా రెండుసార్లు మూత్ర విసర్జన కోసం లేవడం వృద్ధులకు సాధారణం. కొన్ని వైద్య సమస్యలు (మధుమేహం, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రాశయ సమస్యలు) లేదా కొన్ని రకాల మందులు మూత్ర విసర్జన ఫ్రీక్వెన్సీని మార్చగలవు. మీరు సాధారణంగా మూత్ర విసర్జన చేసే సంఖ్యలో అకస్మాత్తుగా, గణనీయమైన మార్పును గమనిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. రోజుకు 8 సార్ల కంటే ఎక్కువ మూత్ర విసర్జన చేస్తుంటే (అధికంగా ద్రవాలు తీసుకోనప్పుడు), రాత్రిపూట రెండుసార్ల కంటే ఎక్కువసార్లు మూత్ర విసర్జన కోసం లేస్తుంటే ఆందోళన చెందాలి. మూత్ర విసర్జనతో పాటు నొప్పి, మంట, మూత్రం రంగులో మార్పు, జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటే, లేదా కొత్త మందులు వాడటం మొదలుపెట్టిన తర్వాత ఈ మార్పు వస్తే వైద్యులను సంప్రదించాలి. రోజుకు 4 సార్ల కంటే తక్కువ మూత్ర విసర్జన చేస్తుంటే, గంటల తరబడి మూత్ర విసర్జన చేయాలనే కోరిక లేకపోతే, లేదా మూత్రం చాలా ముదురు రంగులో ఉంటే (ఇది డీహైడ్రేషన్ సంకేతం కావచ్చు) అప్రమత్తం కావాలి. తక్కువ మూత్ర విసర్జనతో పాటు వాపు, అలసట, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సలహా తీసుకోవాలి. చివరగా, మీకు సాధారణమైనది ఏమిటి అనేదే ముఖ్యం. మీ దినచర్యకు ఆటంకం కలిగేలా మూత్ర విసర్జనలో మార్పులు వస్తే, వైద్య సలహా తీసుకోవడం ఎల్లప్పుడూ ఉత్తమం.

## ఒక గ్లాస్ రెడ్ వైన్

### తాగడం వల్ల ఇన్ని లాభాలా..?

రెడ్ వైన్.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మితంగా రెడ్ వైన్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనని అంటున్నారు. దీనిని వివిధ రకాల ద్రాక్ష పండ్లతో తయారుచేస్తారు.. ద్రాక్షను వివిధ యాంటీఆక్సిడెంట్లతో పులియబెట్టడం ద్వారా రెడ్ వైన్ తయారవుతుంది. ఇవి అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి.. రెడ్ వైన్ తాగడం వల్ల కలిగే ఆరోగ్యానికి మంచిది అంటున్నారు. ద్రాక్షను వివిధ యాంటీఆక్సిడెంట్లతో పులియబెట్టడం ద్వారా రెడ్ వైన్ తయారవుతుంది. ఇవి అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. రెడ్ వైన్ లోని సమ్మేళనాలు మెదడులోని సెరోటోనిన్ స్థాయిలను నియంత్రించి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి. రెడ్ వైన్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఒత్తిడి తగ్గితే మంచి నిద్ర వస్తుంది. రెడ్ వైన్ మీ ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. రెడ్ వైన్ ముఖంలో ముడతలు, మొటిమలను తగ్గిస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. రెడ్ వైన్‌లోని యాంటీఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రెడ్ వైన్‌లోని రెస్వెరాట్రాల్ అనే యాంటీ–అలెర్జిక్ లక్షణాలు కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం



కలిగిస్తాయి. అతిగా తాగితే షుగర్, ఊబకాయం, నరాల సమస్యలు, నిద్రలేమి వంటి దుష్ప్రభావాలు కలుగుతాయి. రెడ్ వైన్ తీసుకోవడం వల్ల టైప్ – 2 షుగర్ వ్యాధి అనేది కంట్రోల్ అవుతుంది. ఈ టైప్ – 2 డయాబెటీస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యుల సలహా మేరకు రెడ్ వైన్ తీసుకుంటే.. రక్తంలో షుగర్ లెవల్స్ అనేవి కంట్రోల్ అవుతాయి. రెడ్ వైన్‌ని మోడరేట్‌గా తీసుకోవడం వల్ల చాలా మంచిది.రెడ్ వైన్‌లో ఆల్క హాల్ శాతం అనేది చాలా తక్కువగా ఉంటుంది. మరికొన్ని రెడ్ వైన్స్‌లో ఆల్కహాల్ లేకుండా తయారు చేస్తారు. దీన్ని తీసుకోవడం వల్ల లివర్ ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యలు కూడా దూరం అవుతాయి. క్యాన్సర్‌కి కూడా దూరంగా ఉండొచ్చు. క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో రెడ్ వైన్ సహాయ పడుతుంది. రెడ్ వైన్ తీసుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన అనేది దూరమవుతాయి. మనసు చాలా రిలాక్స్ అవుతుంది. నిద్ర కూడా చక్కగా పడుతుంది. కాబట్టి ఒత్తిడితో ఉండే వారు చిన్న టీ గ్లాస్ సైజు పరిమాణంలో తీసుకుంటే చాలా మంచిది. తల నొప్పి కూడా తగ్గుతుంది. మెదడు చురుకుగా పని చేస్తుంది. అదే విధంగా చర్మం కూడా అందంగా మారుతుంది. రెడ్ వైన్ తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే బ్యాడ్ కొలెస్ట్రాల్ వెన్నలా కరిగిపోతుంది.

## ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..

కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# సినిమా



## ఏంటి హరిహర వీరమల్లు మళ్లీ వాయిదా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం హరిహర వీరమల్లు. ఈ సినిమా ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడి ఎట్టకేలకి జూన్ 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. రిలీజ్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ తిరుపతిలోని ఎస్వీయూ తారకరామ క్రీడా మైదానంలో ఈ నెల 8న గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారని, దీనికోసం పవన్ కల్యాణ్ 7వ తేదీన తిరుపతి చేరుకోనున్నారని వార్తలు వచ్చాయి. మూవీ ఈవెంట్‌కి రజనీకాంత్ గెస్ట్‌గా రానున్నట్టు కూడా ప్రచారం నడిచింది. కాని ఉన్నట్టుండి ఇప్పుడు ఈ సినిమా మళ్లీ వాయిదా పడినట్టు ప్రచారం నడుస్తుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున ఈ సినిమాను వాయిదా వేయాలని నిర్మాతలు అనుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాస్తవ కథతో హరి హర వీరమల్లు సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఈ సినిమాకి సంబంధించి ఇరాన్, పలు ఇతర దేశాల్లో టెక్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాలేదు కాబట్టి హడావిడిగా చివరి నిమిషంలో సినిమాని విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మూవీ రిలీజ్ మరో సారి వాయిదా వేయాలని అనుకుంటున్నారట. బయ్యర్స్ కూడా ఇంకా దొరకలేదనే టాక్ నడుస్తుంది. వర్క్ పూర్తి కాని నేపథ్యంలోనే మూవీ ట్రైలర్ కూడా ఇంకా విడుదల చేయలేదని అంటున్నారు. ఇన్నిసార్లు మూవీ వాయిదా పడడంతో అభిమానులు ఆశలు, ఉత్సాహంపై నీళ్లు జల్లినట్టు అయింది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే ఈ చారిత్రక యాక్షన్ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. పురాణ బందిపోటు వీరుడి కథగా ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ఇందులో పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రి, నోరా ఫతేహి వంటి ప్రముఖ తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## మై డియర్ శేఖర్..
## నీలాంటి అభిమాని ఉండడం ఆనందకరం

మెగాస్టార్ చిరంజీకి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వీరాభిమాని. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సినిమాల్లోకి వచ్చాడట. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవిని కలిసి.. ఆయన ఈ విషయాన్ని చెప్పారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపించారు. 'మై డియర్ శేఖర్, మీలాంటి ఒక అభిమాని ఉండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి నిచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ల జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు, మరెన్నో జనరంజకమైన సినిమాలు 'వ్రాస్తూ', తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశాడు. 'డాలర్ డ్రీమ్స్' సినిమాతో దర్శకుడిగా మారిన శేఖర్ కమ్ములు.. ఆనంద్ మూవీతో సూపర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. గోదావరి, లీడర్, ఫిదా, లవ్ స్టోరీ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి పాన్ ఇండియా మూవీ కుబేర ఈ నెల 20న రిలీజ్ కాబోతుంది. ధనుష్ హీరోగా నటించిన ఈ చిత్రంలో నాగార్జున, రష్మిక కీలక పాత్రలు పోషించారు.






## చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయిగా
## అమర్ దీప్, సుప్రీత..



ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణీ కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్ గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కుతుంది.. ఈ సినిమాకు "చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను పాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ "సినిమా స్టార్టింగ్ టైం లో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్ కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైం లో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. ఈరోజు టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి" అని తెలిపారు హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమా కి ఇంత మంచి టైటిల్ లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీ లో మహేంద్ర గారు లాంటి మంచి ప్రొడ్యూసర్ ని నేను ఎక్కడ చూడలేదు. సినిమా ని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమా తో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. "చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి" మంచి సినిమా. మంచి ప్లానింగ్ తో ఈ సినిమా చేసాము. బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుంది" అని తెలిపారు. అలాగే నటి సురేఖ వాణి మాట్లాడుతూ "టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి" అని కోరుకున్నారు.





## మంచు మనోజ్ వద్దన్నాడు..
## అదే కథతో రామ్ చరణ్ సూపర్ హిట్

సుమారు ఎనిమిదేళ్ల తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడు రాక్ స్టార్ మంచు మనోజ్. విజయ్ కనకమేడల దర్శకత్వంలో అతను నటించిన తాజా చిత్రం భైరవం. మనోజ్ తో పాటు బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఈ సినిమాలో హీరోలుగా కనిపించారు. మే 30న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళుతోంది. ఇందులో మంచు మనోజ్ పోషించిన గజపతి పాత్రకు కూడా ఆడియెన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ సిల్వర్ స్క్రీన్ పై కనిపించాడని, గజపతిగా మంచు వారబ్బాయి అదరగొట్టాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ సూపర్బ్ గా ఉందని ప్రశంసలు వస్తున్నాయి. భైరవంతో మంచు మనోజ్ సాలిడ్ కమ్ బ్యాక్ ఇచ్చాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాగా భైరవం సినిమా ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు మనోజ్. ఈ సందర్భంగా తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఇదే క్రమంలో తన సినిమా కెరీర్ లో ఇప్పటివరకూ వదులుకున్న బ్లాక్ బస్టర్ సినిమాల గురించి వెల్లడించాడు. "రచ్చ సినిమా ముందుగా నా వద్దకు వచ్చింది. కానీ డేట్స్ సర్దుబాటు చేయలేక వద్దన్నాను. అయితే ఆ తర్వాత నా ఫ్రెండ్ రామ్ చరణ్ ఆ సినిమా చేసినందుకు చాలా హ్యాపీ. అది చాలా పెద్ద హిట్టయింది. అలానే 'ఆటోనగర్ సూర్య' సినిమా వదులుకున్నా. అది నాగచైతన్య దగ్గరకు వెళ్ళింది. 'అర్జున్ రెడ్డి' మూవీ కూడా ముందు నాకే వచ్చింది. 'పోటుగాడు' టైంలో కొన్ని రోజులు ట్రావెల్ కూడా చేసాం. కానీ కొన్ని కారణాల వల్ల వదులుకోవాల్సి వచ్చింది. మంచి దర్శకులతో వర్క్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్నా. ఒకటి పోతే ఇంకొకటి వస్తుందని నేను నమ్ముతున్నా. త్వరలో అలాంటి ఆఫర్స్ ఏమైనా వస్తాయేమో చూడాలి' అని మంచు మనోజ్ చెప్పుకొచ్చారు.

# అభిజీత్ ముహూర్తంలో రామ దర్బార్ పవిత్రీకరణ

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్బార్ ను దర్శనం చేసుకోలేరు.రామ దర్బార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్బార్ ప్రతిష్ట సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు.

అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్టించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.జూన్ 5న



ఉదయం 6:30 గంటలకు రామ దర్బార్ ప్రతిష్ట కార్యక్రమానికి కర్మ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ ఉదయం 11:30 గంటలకు అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం జరిగే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు రామ దర్బార్ కు సంబంధించిన కార్యక్రమాలు జరగనున్నవి. సోమవారం ఉదయం జూన్ 2వ సరయు ఒడ్డున మాతృ శక్తి ద్వారా భక్తితో గొప్ప కలశ యాత్ర జరిగింది. ఈసారి ప్రాణ ప్రతిష్ఠ ముహూర్తాన్ని అయోధ్య పండితులు నిర్ణయించారు. =

# గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

**బ్రెజీలియా :** బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డేటా ప్రొటెక్షన్ చట్టం, డిజిటల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలు భారత్‌ను గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా నిలబెడుతున్నాయన్నారు. డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. బ్రెజిల్ రాజధాని బ్రెజీలియాలో నిర్వహించిన 11వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశంలో భారత తరఫున ప్రతినిధిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)లో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న డిజిటల్ మార్పు జరుగుతోందని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదని, అది ప్రపంచ అవసరమని పెమ్మసాని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆధార్, యూపీఐ సహా తదితర అంశాల్లో భారత్ ఏ విధంగా డిజిటల్ చైతన్యం సాధించిందనేది ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఆధార్ ద్వారా 95 కోట్ల మందికి పైగా ప్రజలకు భరోసా కలిగించే డిజిటల్ ఐడెంటిటీ లభించిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ సేవలకు మరింత సౌలభ్యమైందని చెప్పారు. యూపీఐ ద్వారా జరిగే డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం వాటా భారత్‌దేనని గుర్తు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఒక స్థిరమైన, అంచనా వేయదగిన డిజిటల్ వ్యవస్థను నిర్మించిందని వివరించారు. అలాగే బ్రిక్స్ దేశాల మధ్య డీపీఐ సహకారం పెంచుకోవాల్సి ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక సమావేశం, ప్రభావంతమైన పాలనకు డీపీఐ ఒక కీలక




సాధనమని పేర్కొన్నారు. ఇక టెలికం మోసాలను ఎదుర్కొనే సంచార్ సాథీ కార్యక్రమం గురించి మంత్రి డాక్టర్ పెమ్మసాని సోదాహరణగా వివరించారు.

**ఈ సదస్సులోని ప్రధాన అంశాలు..**

కనెక్టివిటీ, స్థిరమైన స్పేస్ వినియోగం, పర్యావరణ బాధ్యత, డిజిటల్ ఎకో సిస్టమ్‌లన్నీ బ్రిక్స్ లక్ష్యాలతో సారూప్యంగా ఉన్నాయన్నారు. భారత్ 2.18 లక్షల గ్రామాలకు భారత్ నెట్ ద్వారా కనెక్టివిటీ కల్పించడం, 95 శాతం జనాభాకు దేశీయ 4జీ టెక్నాలజీని అందించడం, కేవలం రెండేళ్లలో 4.70 లక్షల 5జీ సైట్లు ఏర్పాటు చేయడం, లోకల్ 5జీ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అలాగే ప్రపంచంలోనే తక్కువ డేటా రేట్లు అందిస్తున్న అంశాలను ఈ సందర్భంగా పెమ్మసాని వివరించారు. సరైన స్పెక్ట్రం నిర్వహణ, బాధ్యతాయుతమైన స్పేస్ ట్రాఫిక్ నియంత్రణ కోసం బ్రిక్స్ దేశాల సహకారం అవసరమని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

# చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరే

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫారక్షన్‌తో



కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు. కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు

ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి

ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు

**బెంగళూరు :** కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌పై వివాదం ముదురుతోన్న వేళ కమల్ హాసన్ తాజాగా స్పందించారు. కమల్ సారీ చెప్పాల్సిందేనంటూ వస్తోన్న డిమాండ్లు, హైకోర్టు కామెంట్స్ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు లెటర్ రాశారు. తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ రాసుకొచ్చారు.రాజ్ కుమార్ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. కన్నడ భాషపై తాను చేసిన కామెంట్స్‌ను అక్కడి వారు అపార్థం చేసుకోవడం బాధగా ఉందని కమల్ అన్నారు. తమిళం, కన్నడ ప్రజలు ఒకే ఫ్యామిలీ అని చెప్పడమే తన ఉద్దేశమని.. అంతే తప్ప ఏ భాషను తక్కువ చేయడం కాదంటూ లేఖలో పేర్కొన్నారు.ఒక భాష.. మరో భాషపై ఆధిపత్యం చెలాయించడాన్ని తాను వ్యతిరేకిస్తానని.. అన్నీ భాషలకు సమాన గౌరవం కోసం నిలుస్తానని కమల్ లెటర్‌లో పేర్కొన్నారు. 'తమిళంలాగే కన్నడ భాషకు సాంస్కృతిక నేపథ్యం ఉంది. దాన్ని నేను ఆరాధిస్తాను. కన్నడిగుల ఆదరణ నా కెరీర్ మొత్తం ఉంది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నా. భాష పట్ల నా ప్రేమ నిజమైంది. కన్నడిగులు తమ మాతృభాషను ప్రేమించడాన్ని నేను గౌరవిస్తున్నా. తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం ఇలా అన్నీ భాషలతోనూ నాకు ఎప్పటి నుంచే అనుబంధం ఉంది.నాకు సినిమా భాష తెలుసు. అది యూనివర్సల్ లాంగ్వేజ్. దానికి ప్రేమ, అనుబంధం మాత్రమే తెలుసు. అలా మన మధ్య ఉన్న బంధం గురించే మాట్లాడాను. ఈ ప్రేమ, బంధం గురించి నాకు నా సీనియర్లు చెప్పారు. ఆ ప్రేమ, అభిమానంతోనే శివరాజ్ కుమార్ (శివన్న) ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఈ పరిణామాలతో ఆయన ఇబ్బందిపడడం విచారకరం. ఏది ఏమైనా మా మధ్య బంధం ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. సినిమా.. ప్రజల మధ్య వారధిలాంటిది. అశాంతి, శత్రుత్వాన్ని నేను ఎప్పుడూ కోరుకోను.' అంటూ పేర్కొన్నారు.'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ వేడుకలో కమల్.. 'కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది' అంటూ కామెంట్స్ చేశారు. దీనిపై అధికార, విపక్ష సభ్యులతో పాటు కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ సారీ చెప్పాలని.. లేకుంటే 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ అడ్డుకుంటామంటూ వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు.. కమల్ సైతం ఈ విషయంపై వెనక్కి తగ్గలేదు. 'థగ్ లైఫ్' మూవీని బ్యాన్ చేయాలంటూ కేఎఫ్‌సీసీ తాజాగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేయగా విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరేమైనా భాషావేత్తనా?, చరిత్రకారుడా?.. ఒక్క 'సారీ' చెబితే ఇంత దూరం రాదు కదా? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా కమల్ కేఎఫ్‌సీసీకి లేఖ రాశారు. ఎక్కడా సారీ చెప్పకపోయినా.. తన కామెంట్స్‌పై వివరణ ఇచ్చారు.

## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ

భోపాల్: పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ  లొంగిపోయారని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొని రాహుల్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే.. మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. మోదీజీ.. ఏం చేస్తున్నారని ఫోన్‌లో ట్రంప్ అడిగారు. నరేందర్ .. సరెండర్ అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు " అని విమర్శించారు.

హనీమూన్‌కి వెళ్లిన జంట అదృశ్యం.. భర్త మృతదేహం గుర్తింపు

"అమెరికా బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఇందిరా గాంధీ హయాములో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. అగ్రరాజ్యాలకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడింది. ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. వీరంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే"అని అన్నారు.

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

**న్యూ ఢిల్లీ :** ;ఆఫ్రికా దేశం  ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు   తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళ్లు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..

## ఆరేళ్లలో తొలిసారి!

**ఇంటర్నెట్ డెస్క్:** కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది.




ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు.

ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.